# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 307 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 21-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




ఫిల్మ్ ప్రొడక్షన్ హబ్‌గా హైదరాబాద్



వృథా జలాల వాడకంపై అభ్యంతరం ఎందుకు?

### ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌లో

# ప్రజలంతా భాగస్వాములు కావాలి

**ప్రతిష్టాత్మకంగా 'ముస్తాబు' నిర్వహిస్తాం: మంత్రి డీబీవీ స్వామి**

విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేందుకు ఏపీ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.



విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేందుకు ఏపీ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో మిగతా 2లో

### 'కేసీఆర్ ఎలా ఉన్నారు?'



బీఆర్ఎస్ ఎంపీలను అడిగి తెలుసుకున్న ప్రధాని

పార్లమెంట్‌లో ప్రధానితో భేటీ అయిన బీఆర్ఎస్ ఎంపీలు

సిరిసిల్ల–కోరుట్ల జాతీయ రహదారి విస్తరణపై వినతిపత్రం

ప్రధాని ఆసక్తిపై రాజకీయ వర్గాల్లో మొదలైన చర్చ

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఆరోగ్యంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేకంగా మిగతా 2లో

### ఇది స్కామ్ కాకపోతే మరేమిటి? ప్రపంచంలో ఎక్కడైనా ఉందా?

# ఇది మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్!

**బాబు అసంబద్ధ నిర్ణయాలు భవిష్యత్తు తరాలకు శాపం**

చంద్రబాబూ.. మీకు చేతకాకపోతే అలా వదిలేయండి

మెడికల్ కాలేజీలను పూర్తి చేస్తే మాకు మంచి పేరొస్తుందనే అక్కసుతో ప్రైవేటీకరణ చేయడం మంచిది కాదు

భూమి.. మెడికల్ కాలేజీ.. ఆస్పత్రి.. అన్నీ ప్రభుత్వానివే.. ఉద్యోగులూ గవర్నమెంట్‌వారే



"చంద్రబాబూ..! ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలను పూర్తి చేయడం మీకు చేతకాకపోతే.. అలా వదిలేయండి. మేం వచ్చాక వాటిని నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. అంతేకానీ వాటిని పూర్తి చేస్తే ఎక్కడ మాకు మంచి పేరు (క్రెడిట్) వస్తుందోననే ఆలోచనతో ప్రైవేటీకరణ మిగతా 2లో

### రాష్ట్ర ప్రభుత్వానికి 40 శాతం నిధుల నిబంధన శోచనీయం



- పథకం పేరు మార్పు సరికాదు
- ప్రాథమిక హక్కును మోదీ ప్రభుత్వం నీరుగారుస్తోందని ఆరోపణ
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగింపు అంశంపై బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ స్పందించారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగింపు అంశంపై బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ స్పందించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేయడం సముచితం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. 2005లో వచ్చిన ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయని, మిగతా 2లో

### సొంత బంధువులకు టికెట్ ఇచ్చి

# పార్టీకి నష్టం చేశారు

**మీ వల్లే గెలవాల్సిన చోట్ల ఓడిపోయాం**

**భవిష్యత్‌లో ఇది రిపీట్ అయితే ఉరుకునేది లేదు**

**పలు జిల్లాల నేతలకు సీరియస్ వార్నింగ్**

**మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై ముఖ్యమంత్రి చర్చ**

సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ ను సమన్వయం చేసుకుని వారిని బుజ్జగించడంలో విఫలమైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ చార్జులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

పంచాయతీ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

పంచాయతీ ఎన్నికల ఫలితాలపై మేము ముగ్గురం చర్చించామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

రెబల్స్ ను సమన్వయం చేయలేని, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ చార్జులపై అసహం వ్యక్తం చేశారు.

పంచాయతీ ఎన్నికల్లో సరిగా పని చేయని 18 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

రెబల్స్ విషయంలో జాగ్రత్త తీసుకోకపోవడం వల్ల ప్రతిపక్ష పార్టీలు లాభ పడ్డాయన్న అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

ఫోన్ ద్వారా ఈ 18 మంది ఎమ్మెల్యేలు, ఇన్ చార్జీలతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడి పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ ను సమన్వయం చేసుకుని వారిని బుజ్జగించడంలో విఫలమైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ చార్జులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.పంచాయతీ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ వ్యవహారాల

**ఈ నెల 11, 14, 17 తేదీలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పల్లెజనం అధికార కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు దక్కించుకుంది. మూడు విడతల్లో కలిపి కాంగ్రెస్ 7491 స్థానాలు, బీఆర్ఎస్ 3,494, 749 బీజేపీ, ఇతరులు 956 చోట్ల విజయం సాధించారు.**



ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మిగతా 2లో

### అందుకే జీ రామ్ జీ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి



- బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై పెరుగుతున్న హింసను ఖండిస్తూ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రాముడికి వ్యతిరేకం
- అందుకే జీ రామ్ జీ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి.. 1000కి పైగా సర్పంచ్‌ల గెలుపు– బీజేపీకి శుభసూచకం

బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై పెరుగుతున్న హింసను ఖండిస్తూ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులు మిగతా 2లో

### 'మా బలగాలు యుద్ధక్షేత్రమంతటా ముందుకు వెళ్తున్నాయి.



యుద్ధక్షేత్రంలో మా బలగాలు దూసుకెళ్తున్నాయి

ఏడాది చివరికల్లా వ్యూహాత్మకంగా మరిన్ని విజయాలు

వార్షిక మీడియా భేటీలో రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడి

మాస్కో: ఉక్రెయిన్‌లో ఆశించిన సైనిక లక్ష్యాలను సాధిస్తామన్న నమ్మకం తనకు ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం రష్యా బలగాలు మిగతా 2లో

### దారుణాలకు పాల్పడే వ్యక్తులు అమెరికాలో అడుగుపెట్టేందుకు అనర్హులు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. డైవర్సిటీ వీసా ప్రోగ్రామ్‌గా మిగతా 2లో

### రగిలిన ఢాకా: 27 ఏళ్లలో తొలిసారి ఆగిపోయిన పత్రికా ప్రచురణ

ఉస్మాన్ హది హత్యతో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు

ఆగ్రహంతో రగిలిపోయిన నిరసనకారులు

ఢాకాలోని రెండు అగ్రశ్రేణి పత్రికా కార్యాలయాల దగ్ధం



ఇది పత్రికా స్వేచ్ఛపై జరిగిన క్రూరమైన దాడిగా, చరిత్రలోనే 'చీకటి రాత్రి'గా 'ప్రొథొమ్ ఆలో' ఎడిటర్ అభివర్ణన బంగ్లాదేశ్‌లో ఓ యువ నాయకుడి హత్యకు ప్రతీకారంగా మిగతా 2లో

### బంగ్లాదేశ్‌లో దాడులను ఖండించరేం?



- హిందువులపై హింసను నరమేధంగా అభివర్ణించిన విజయసాయి
- దాడులను ఖండించని వారు భారతీయులేనా? అని ప్రశ్న
- స్పందించని వారిని దేశం నుంచి బహిష్కరించాలని పిలుపు మిగతా 2లో

### కృష్ణా నదిపై ఆరు లేన్ల ఐకానిక్

# వంతెన నిర్మించాలి

**రైట్ టైమ్.. రైట్ లీడర్**

**ఆ రెండు నగరాల్లో మెట్రో రైలు సేవలు అత్యంత ఆవశ్యకం**

**విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై కీలక చర్చ**

మెట్రో ప్రాజెక్టులను వెంటనే ఆమోదించాలని విజ్ఞప్తి

కేంద్రానికి సవరించిన డీపీఆర్‌లు పంపినట్టు వెల్లడి

అమరావతి కనెక్టివిటీయే లక్ష్యం... కేంద్ర మంత్రి గడ్కరీతో సీఎం చంద్రబాబు భేటీ

ఢిల్లీలో కేంద్ర మంత్రి గడ్కరీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

అమరావతికి జాతీయ రహదారుల అనుసంధానంపై ప్రధానంగా చర్చ

హైదరాబాద్–అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రతిపాదన

రాజధానిని లాజిస్టిక్స్ నోడ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి అత్యుత్తమ రహదారి కనెక్టివిటీని కల్పించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు.

రాజధాని నగరాన్ని దేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధానించే కీలకమైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సహకారం అందించాలని కోరారు.

దేశంలో జాతీయ రహదారుల నెట్వర్క్ ను బలోపేతం చేయడంలో గడ్కరీ చేస్తున్న కృషిని చంద్రబాబు ప్రశంసించారు.



**ఒక ప్రధాన నదిపై నిర్మించే ఈ ఐకానిక్ వంతెన రాష్ట్ర రాజధానికి అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు అని, దీని నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలని కోరారు.అలాగే, హైదరాబాద్ నుంచి అమరావతి వరకు ప్రతిపాదించిన గ్రీన్ ఫీల్డ్ హైవే గురించి కూడా చంద్రబాబు చర్చించారు.**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి అత్యుత్తమ రహదారి కనెక్టివిటీని కల్పించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. రాజధాని నగరాన్ని దేశంలోని ప్రధాన నగరాలతో అనుసంధానించే కీలకమైన మిగతా 2లో

### ప్రైవేట్ కొరియర్ సర్వీసులకు ధీటుగా పోస్టాఫీసులు



- రైల్వే తర్వాత అత్యధికంగా పోస్టల్ శాఖలో 4.50 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.
- విట్ యూనివర్సిటీలో జెన్ జెడ్ పోస్టాఫీసును కేంద్రమంత్రి ప్రారంభించారు.
- పోస్టల్ శాఖ ఉద్యోగులందరినీ సమర్థవంతంగా ఉపయోగించుకుంటే దేశంలోనే పటిష్టమైన శాఖగా పోస్టల్ డిపార్ట్‌మెంట్ నిలుస్తుందన్నారు. మిగతా 2లో

# ‘మా బలగాలు యుద్ధక్షేత్రమంతటా ముందుకు వెళ్తున్నాయి.

యుద్ధక్షేత్రంలో ముందుకు సాగుతున్నాయని ఆయన ప్రకటించారు. ఇప్పటికే వ్యూహాత్మకంగా పైచేయి సాధించాయని, ఈ ఏడాది చివరి నాటికి మరిన్ని ప్రాంతాలను కైవసం చేసుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు. ఉక్రెయిన్‌పైకి దండెత్తి దాదాపు నాలుగేళ్లవుతున్న సందర్భంగా ఆయనీ వ్యాఖ్యలు చేశారు. ఆయన వార్షిక మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన దేశ వ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్‌కాల్స్‌కు సైతం నేరుగా లైవ్‌లో సమాధానాలిచ్చారు. ఒకవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఈ యుద్ధానికి ముగింపు పలికేలా తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్న వేళ పుతిన్ ఏం మాట్లాడుతారా అని పరిశీలకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2022 ఆరంభంలో పెద్ద ఎత్తున దండెత్తి వచ్చిన రష్యా బలగాలను చాలా చిన్నదైన ఉక్రెయిన్ ఆర్మీ సమర్థంగా తిప్పికొట్టగలిగినప్పటికీ, రాన్రానూ అత్యంత భారీ రష్యా ఆర్మీ, అధునాతన ఆయుధ సంపత్తి ముందు తలొంచక తప్పలేదు. రష్యా బలగాలు యుద్ధ క్షేత్రంలో మెరుపు వేగంతో చొచ్చుకుపోలేకున్నా, క్రమంగా పైచేయి సాధిస్తూ ముందుకు సాగుతున్నాయి.దీనిపై పుతిన్ మాట్లాడుతూ.. ‘మా బలగాలు యుద్ధక్షేత్రమంతటా ముందుకు వెళ్తున్నాయి. ఒక్కో చోట వేగంగా, మరోచోట నెమ్మదిగా వెళ్తున్నాయి.

# దారుణాలకు పాల్పడే వ్యక్తులు అమెరికాలో అడుగుపెట్టేందుకు అనర్హులు.

ప్రసిద్ధి చెందిన గ్రీన్‌కార్డ్ లాటరీను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల బ్రౌన్ యూనివర్సిటీలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా.. తొమ్మిది మంది గాయపడ్డారు. అదే సమయంలో ఎంఐటీ ప్రొఫెసర్ హత్యకు గురయ్యారు. ఈ దుర్ఘటనకు కారణం పోర్చుగీస్ జాతీయుడు క్లాడియో నేవెస్ వాలెంటే (48)నని అమెరికా పోలీసులు గుర్తించారు. వాలెంటే అమెరికాలోకి ప్రవేశించేందుకు గ్రీన్ కార్డ్ లాటరీని అస్త్రంగా ఉపయోగించినట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయి. ఈ క్రమంలో హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టి నోమ్ సోషల్ మీడియాలో స్పందించారు. ఇలాంటి దారుణాలకు పాల్పడే వ్యక్తులు అమెరికాలో అడుపెట్టేందుకు అనర్హులు.

## రగిలిన ఢాకా: 27 ఏళ్లలో తొలిసారి ఆగిపోయిన పత్రికా ప్రచురణ

వందలాది మంది ఆందోళనకారులు సృష్టించిన విధ్వంసం దేశ రాజధాని ఢాకాను వణికించింది. దేశంలోని రెండు ప్రతిష్ఠాత్మక దినపత్రికలైన ‘ప్రొథొమ్ ఆలో’, ‘ది డైలీ స్టార్’ కార్యాలయాలపై పెట్రోల్ బాంబులతో దాడి చేసి, నిలువునా దహనం చేశారు. ఈ భయానక పరిస్థితుల కారణంగా 27 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ‘ప్రొథొమ్ ఆలో’ పత్రిక ప్రచురణను నిలిపివేసింది.స్థానిక యువజన నాయకుడు, 32 ఏళ్ల షరీఫ్ ఉస్మాన్ హది తన ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతుండగా డిసెంబర్ 12న గుర్తుతెలియని దుండగులు ఆయన తలపై కాల్పులు జరిపారు. తీవ్ర గాయాలపాలైన ఆయనను మెరుగైన చికిత్స కోసం సింగపూర్‌లోని ఆసుపత్రికి తరలించగా, ఈ నెల 18న అక్కడ మృతి చెందారు. ఈ వార్త తెలియగానే ఆయన మద్దతుదారులు ఆగ్రహంతో రగిలిపోయారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి 40 శాతం నిధుల నిబంధన శోచనీయం

చట్టాన్ని మెరుగుపరుస్తున్నామనే సాకుతో మార్పులు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు.ఈ చట్టం స్థానంలో ‘వీబీ జీ రామ్ జీ’ తీసుకువచ్చిందని అన్నారు. గతంలో ‘నరేగా’ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులను, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులను భరించగా, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు భరించాలని నిబంధన విధించడం శోచనీయమని ఆయన అన్నారు. పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని చేసిన పోరాటాల ఫలితంగా పార్లమెంటులో చట్టం ఆమోదం పొందినప్పుడు తామంతా మద్దతు తెలిపినట్లు గుర్తు చేశారు.ప్రస్తుతం నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈ ప్రాథమిక హక్కును నిర్వీర్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేస్తేనే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందనే నిబంధన అసంబద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఉత్తరాది రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు ఆర్థికంగా అంత బలంగా లేవని, ఆ రాష్ట్రాలు 40 శాతం నిధులు ఇవ్వలేవని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కొత్త విధానం ఆయా రాష్ట్రాల్లో పేదరికాన్ని మరింత పెంచే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# అందుకే జీ రామ్ జీ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి

పడుతున్న బాధల గురించి ప్రియాంక గాంధీ మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటిసారిగా ఇటువంటి ప్రకటన చేయడం చూస్తుంటే, ఇప్పటికైనా వారికి హిందువుల కష్టాలు అర్థమైనందుకు సంతోషంగా ఉందని ఎద్దేవా చేశారు. నిజానికి కాంగ్రెస్ నాయకులు ఎప్పుడూ హిందూ ధర్మం పై దాడి చేసేవారికి, భారతీయ మూలాలకు వ్యతిరేకంగా ఉండేవారికే మద్దతు ఇస్తుంటారని ఆయన ఆరోపించారు.బంగ్లాదేశ్ హిందువుల భద్రత గురించి మాట్లాడటమే కాకుండా, మన దేశంలోకి అక్రమంగా చొరబడుతున్న బంగ్లాదేశీయులను కూడా ప్రియాంక గాంధీ వ్యతిరేకించాలని రాంచందర్ రావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. భారత ఓటర్ల జాబితా నుంచి అక్రమ వలసదారుల పేర్లను తొలగించడానికి ఆమె మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే భారత్‌లో అశాంతిని సృష్టించడానికి ప్రయత్నిస్తున్న పాకిస్థాన్ ఉగ్రవాదులను, ఇతర ఉగ్రవాద మూలాలను కాంగ్రెస్ నాయకులు ఖండించాలని, అటువంటి శక్తులను ప్రోత్సహించడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాముడికి వ్యతిరేకమని, అందుకే జీ రామ్ జీ బిల్లును వ్యతిరేకిస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు.

# బంగ్లాదేశ్‌లో దాడులను ఖండించరేం?

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ హింసను ‘నరమేధం’గా అభివర్ణించిన ఆయన, ఈ దాడులను ఖండించని వారు అసలు భారతీయులేనా? అంటూ సంచలన ప్రశ్నలు సంధించారు.ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ, మతం పేరుతో సాగుతున్న ఈ హింస మానవత్వానికే మాయని మచ్చ అని ఆవేదన వ్యక్తం చేశారు. “బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అమానుష దాడులను ఖండించకుండా మౌనంగా ఉన్న రాజకీయ పార్టీలకు, నాయకులకు ఈ దేశంలో కొనసాగే నైతిక హక్కు ఉందా?” అని నిలదీశారు. భారతదేశం సహనానికి, మత సామరస్యానికి ప్రతీక అని, అలాంటి దేశంలో ఉంటూ ఈ దాడులపై స్పందించకపోవడం దేశభక్తికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు.

# ప్రైవేట్ కొరియర్ సర్వీసులకు ధీటుగా పోస్టాఫీసులు

రైల్వే తర్వాత అత్యధికంగా పోస్టల్ శాఖలో 4.50 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం నాడు విట్ యూనివర్సిటీలో జెన్ జెడ్ పోస్టాఫీసును కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. పోస్టల్ శాఖ ఉద్యోగులందరినీ సమర్థవంతంగా ఉపయోగించుకుంటే దేశంలోనే పటిష్టమైన శాఖగా పోస్టల్ డిపార్ట్‌మెంట్ నిలుస్తుందన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ రావడం వల్ల ఎక్కడెక్కడ ఏం జరుగుతుందో సులభంగా తెలుస్తోందని తెలిపారు.కేవలం లెటర్స్ బట్వాడాకే పరిమితం కాకుండా ఈ కామర్స్ ప్లాట్ ఫాంగా మార్చామని చెప్పారు. ప్రతి ఉద్యోగి తమ విధులు సజావుగా నిర్వహించేలా చూస్తున్నామన్నారు. సాంకేతికత సాయంతో ప్రైవేట్ కొరియర్ సర్వీసులకు ధీటుగా పోస్టాఫీసులను తయారు చేస్తున్నామని తెలిపారు. మానవ వనరులను సక్రమంగా వాడుకోవడంపై దృష్టి సారించామని అన్నారు.

# ఫిల్మ్ ప్రొడక్షన్ హబ్‌గా హైదరాబాద్

సినిమాలపరంగా హైదరాబాద్ ప్రొడక్షన్ హబ్‌గా మారిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. నగరంలోని ప్రసాద్ మల్టీ ప్లెక్స్‌లో శుక్రవారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్‌ఫిల్మ్ ఫెస్టివల్‌ను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తెలంగాణ ఫిల్మ్ డెవల ప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ నగరంలో మొదటిసారి ప్రారంభించిన ఈ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మైలురాయిగా నిలిచిపోతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సినిమా రంగ అభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తుందని చెప్పారు. హైదరాబాద్ అంతర్జాతీయస్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని, ఇక్కడ నిర్వహించే ఉత్సవాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. భారత్ నుంచే కాకుండా స్పెయిన్, ఈజిప్ట్, యూకే, యూఎస్ఏ, సౌత్ కొరియా వంటి దేశాల నుంచి మొత్తంగా 704 చిత్రాలు ఎంట్రీలుగా రావడం అభినంద నీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక, దర్శకులు ఉమామహేశ్వరరావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# వృథా జలాల వాడకంపై అభ్యంతరం ఎందుకు?

బంగాళాఖాతంలో కలిసిపోతున్న గోదావరి వృథా జలాలను దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ వాడుకుంటామంటే ఎవరికి ఏ అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలసి ఆయన కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో శ్రమశక్తి భవన్‌లో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో మంత్రి నిమ్మల మాట్లాడారు. ‘ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు జరపాలి. ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలు అందరూ బాగుండాలనేదే సీఎం చంద్రబాబు అభిమతం. తెలంగాణలోని అంతర్గత రాజకీయ పరిస్థితుల నేపథ్యం పోలవరం- నల్లమల్ల సాగర్ వివాదానికి కారణమై ఉండవచ్చు. తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం, సీతమ్మ సాగర్ తదితర ప్రాజెక్టుల నిర్మాణంలో ఏపీ ప్రభుత్వం ఎప్పుడూ అడ్డు పడలేదు. అలాంటప్పుడు దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్ వృథా జలాలను వాడుకుంటామంటే సహకరించాల్సిన అవసరం ఉంది’ అని నిమ్మల తెలిపారు. కాగా, పోలవరం ప్రాజెక్టులో వివిధ పనులకు పెండింగులో ఉన్న అనుమతులు వచ్చేలా చూడాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు.

# సొంత బంధువులకు టికెట్ ఇచ్చి పార్టీకి నష్టం చేశారు

పంచాయతీ ఎన్నికల ఫలితాలపై మేము ముగ్గురం చర్చించామని మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. రెబల్స్ ను సమన్వయం చేయలేని, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ చార్జులపై అసహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగా పని చేయని 18 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ద్వారా ఈ 18 మంది ఎమ్మెల్యేలు, ఇన్ చార్జీలతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడి పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ 18 మంది ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం, మీనాక్షి అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. ఇకనైనా వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పని చేయాలని ఆదేశించారు.

మీ వల్లే ఓడిపోయాం:

సమీక్షలో మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ రెబల్స్ విషయంలో జాగ్రత్త తీసుకోకపోవడం వల్ల ప్రతిపక్ష పార్టీలు లాభ పడ్డాయన్న అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సమన్వయ లోపం వల్ల గెలవాల్సిన స్థానాల్లో కూడా ఓడిపోయామని ముఖ్యంగా వరంగల్, నల్గొండ, పాలమూరుకు చెందిన నేతలకు మీనాక్షి నటరాజన్ క్లాస్ తీసుకున్నారని సమాచారం. ఇంకోసారి ఇలా రిపీట్ కావొద్దని నేతలకు వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. రెబల్స్ తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడం వల్లే గెలవాల్సిన చోట్ల పార్టీ విఫలమైందని మండిపడినట్లు సమాచారం.కాగా ఈ నెల 11, 14, 17 తేదీలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పల్లెజనం అధికార కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు దక్కించుకుంది. మూడు విడతల్లో కలిపి కాంగ్రెస్ 7491 స్థానాలు, బీఆర్ఎస్ 3,494, 749 బీజేపీ, ఇతరులు 956 చోట్ల విజయం సాధించారు. ఈ ఫలితాల్లో అధికార పార్టీకి మూడింట రెండొంతుల సీట్లు దక్కించుకోగా మూడింట ఒకటో వంతు బీఆర్ఎస్, బీజేపీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు.తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల సమరం ముగిసింది. ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన అభ్యర్థులు దాదాపు విజయం సాధించారు. అయితే, పంచాయతీ ఎన్నికలపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ సమీక్ష చేపట్టారు. ఈ క్రమంలో పలు జిల్లాల నేతలకు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం.వివరాల ప్రకారం.. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల విషయమై సీఎం రేవంత్ సహా నేతలు సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వరంగల్, పాలమూరు, నల్గొండ జిల్లాల ఎమ్మెల్యేలకు పీసీసీ క్లాస్ ఇచ్చినట్టు తెలిసింది. 18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఎన్నికల సందర్భంగా రెబల్స్‌ను బుజ్జగించకపోవడం.. సొంత బంధువులకు టికెట్ ఇచ్చి పార్టీకి నష్టం చేశారంటూ సీరియస్ అయినట్టు తెలిసింది. కాగా, భవిష్యత్‌లో ఇది రిపీట్ అయితే ఉరుకునేది లేదని సీఎం రవంత్ వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. మరోవైపు.. ఎల్లుండి మధ్యాహ్నం పీసీసీ ఛీఫ్, మంత్రులతో సీఎం లంచ్ మీటింగ్ ఉండనుంది. పంచాయతీ ఎన్నికల ఫలితాలను నేతలు విశ్లేషించుకోనున్నారు. మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. అలాగే, అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా.. తెలంగాణలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ పల్లెల్లోనూ ఘనవిజయాన్ని సాధించి జయకేతనం ఎగురవేసింది. మూడు విడతల ఫలితాలను పరిశీలిస్తే.. కాంగ్రెస్ పార్టీ సుమారు 56 శాతం స్థానాలను కైవసం చేసుకుని తన తిరుగులేని ఆధిక్యాన్ని చాటుకుంది. తొలి, రెండో దశ ఎన్నికల్లో సత్తా చాటిన హస్తం పార్టీ.. మూడో విడతలోనూ అదే జోరును ప్రదర్శించింది. మూడో విడతలో 4,159 స్థానాలకు గాను 2,286 చోట్ల కాంగ్రెస్ మద్దతుదారులు విజయం సాధించారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ 1,142 స్థానాలతో సరిపెట్టుకోగా.. బీజేపీ 242 స్థానాల్లో, సీపీఐ 24, సీపీఎం 7, ఇతరులు 479 స్థానాల్లో గెలుపొందారు.రాష్ట్రంలోని మొత్తం 31 జిల్లాల్లో ఎన్నికలు జరగగా.. ఒక్క సిద్దిపేట జిల్లా మినహా మిగిలిన 30 జిల్లాల్లోనూ కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు గాను.. తుది లెక్కల ప్రకారం కాంగ్రెస్ 7,010 స్థానాల్లో గెలిచి అగ్రస్థానంలో నిలిచింది. బీఆర్ఎస్ మద్దతుదారులు మొత్తం 3,502 స్థానాలను గెలుచుకోగా, బీజేపీ 688 స్థానాలను తన ఖాతాలో వేసుకుంది. నల్గొండ, ఖమ్మం, రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్‌నగర్ వంటి కీలక జిల్లాల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ దిశగా దూసుకెళ్లింది. మూడో విడతలో అత్యధికంగా 85.77 శాతం పోలింగ్ నమోదైంది. మూడు విడతలు కలిపి రాష్ట్ర సగటు పోలింగ్ 85.30 శాతంగా నమోదైంది.

# కృష్ణా నదిపై ఆరు లేన్ల ఐకానిక్ వంతెన నిర్మించాలి

జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా దేశంలో జాతీయ రహదారుల నెట్వర్క్ ను బలోపేతం చేయడంలో గడ్కరీ చేస్తున్న కృషిని చంద్రబాబు ప్రశంసించారు.ఈ సమావేశంలో అమరావతి అభివృద్ధికి అత్యంత కీలకమైన రెండు ప్రధాన ప్రాజెక్టులను చంద్రబాబు ప్రస్తావించారు. కృష్ణా నదిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఆరు లేన్ల ఐకానిక్ కేబుల్ స్టేడ్ వంతెన నిర్మాణ బాధ్యతను జాతీయ రహదారుల సంస్థ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మూలపాడు వద్ద నిర్మించ తలపెట్టిన ఈ వంతెన, అమరావతిని మూడు కీలక జాతీయ రహదారులతో అనుసంధానిస్తుందని వివరించారు. విజయవాడ-హైదరాబాద్, చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారులతో పాటు తీరప్రాంత రోడ్ కారిడార్‌తో ఈ వంతెన రాజధానికి వారధిగా నిలుస్తుందని తెలిపారు. ఒక ప్రధాన నదిపై నిర్మించే ఈ ఐకానిక్ వంతెన రాష్ట్ర రాజధానికి అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు అని, దీని నిర్మాణాన్ని కేంద్రమే చేపట్టాలని కోరారు.అలాగే, హైదరాబాద్ నుంచి అమరావతి వరకు ప్రతిపాదించిన గ్రీన్ ఫీల్డ్ హైవే గురించి కూడా చంద్రబాబు చర్చించారు. ఈ హైవే నిర్మాణం పూర్తయితే రెండు నగరాల మధ్య హై-స్పీడ్ యాక్సెస్ ఏర్పడుతుందని, తద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు కేవలం కనెక్టివిటీని మెరుగుపరచడమే కాకుండా, అమరావతిని జాతీయ రహదారి గ్రిడ్‌లో ఒక ప్రధాన మొబిలిటీ కేంద్రంగా, లాజిస్టిక్స్ నోడ్‌గా మారుస్తాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. గ్రీన్ ఫీల్డ్ నగరంగా అభివృద్ధి చెందుతున్న అమరావతికి ప్రత్యక్ష, పరోక్ష నెట్వర్క్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను ఆయన గడ్కరీకి వివరించారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.ప్రధాని మోడీది రైట్ టైమ్.. రైట్ లీడర్.. రైట్ డిసిషన్ అని బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన నితిన్ నబీన్‌ను ఉద్దేశించి సీఎం చంద్రబాబు అన్నారు.బీజేపీ అధ్యక్షుడిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్‌ను ఢిల్లీ లో కలిసి ఆయన అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ నితిన్ నబిన్ బీజేపీలో కీలక బాధ్యతలు తీసుకోవడం శుభపరిణామని తెలిపారు. నబిన్ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి చెందాలని చంద్రబాబు ఆకాంక్షించారు. నబిన్ యువకుడు, ఉత్సాహవంతుడు అని ప్రశంసించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం దూసుకుపోతోందని, ప్రపంచ స్థాయిలో భారత బ్రాండ్ గుర్తింపు పొందిందని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా, శుక్రవారం కేంద్ర గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విశాఖపట్నం, విజయవాడలలో మెట్రో రైలు ప్రాజెక్టులను వెంటనే ఆమోదించాలని కేంద్ర మంత్రిని కోరారు.ఈ రెండు నగరాల్లో పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైలు సేవలు అత్యంత ఆవశ్యకమని చంద్రబాబు మంత్రికి వివరించారు. మెట్రో ప్రాజెక్టులకు సంబంధించి సవరించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పరిశీలనకు పంపినట్లు ఆయన తెలిపారు.ఈ డీపీఆర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పట్టణ రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ ప్రాజెక్టులు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

# ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ప్రజలంతా భాగస్వాములు కావాలి

సీఎం చంద్రబాబు లాంఛనంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌లో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సూచించారు. పొన్నలూరులో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి. రాజబాబు పాల్గొన్నారు. గ్రామంలో రూ.65 లక్షల విలువైన రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని నిర్మించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్యానించారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేందుకు ఏపీ వ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా ముస్తాబు కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలో సీఎం చంద్రబాబు లాంఛనంగా ముస్తాబు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పుకొచ్చారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పరిసరాల పరిశు భ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.నారా లోకేశ్ ప్రకటించారు. ప్రేమతో ప్రజల మనసులను గెలుచుకుంటూ, వారితో మమేకమై ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. రాజమండ్రిలోని చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన రాజమండ్రి పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతల సమన్వయ సమావేశంలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన ఆదిరెడ్డి కుటుంబాన్ని జీవితంలో మర్చిపోలేనని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. “చంద్రబాబు గారిని 53 రోజుల పాటు అక్రమంగా ఇదే రాజమండ్రి జైలులో బంధించినప్పుడు ఆదిరెడ్డి కుటుంబం మాకు అండగా నిలిచింది. శాసనసభలో నా తల్లిని అవమానించినట్లే, ఆదిరెడ్డి భవానీ గారిని కూడా అవమానించారు. ఎన్నో ఇబ్బందులు పెట్టినా, జై తెలుగుదేశం నినాదానికే ఆ కుటుంబం కట్టుబడింది. నాడు, నేడు, ఎప్పుడూ టీడీపీ కూడా ఆదిరెడ్డి కుటుంబానికి అండగా నిలుస్తుంది” అని లోకేశ్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును తన కుటుంబ సభ్యుడిలా భావిస్తానని ఆయన స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుందని లోకేష్ తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు, తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పింఛను అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గుర్తుచేశారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి హామీలను అమలు చేస్తున్నామని వివరించారు. 150 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి చేసి 16 వేల ఉపాధ్యాయ పోస్టులు, 6 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశామని చెప్పారు. “ఏపీకి బ్రాండ్ చంద్రబాబు నాయుడు గారే. ఆయన నాయకత్వం వల్లే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలివస్తున్నాయి,” అని అన్నారు.రాష్ట్రంలో ఓ సైకో ఇంకా అరెస్టులు చేస్తానని బెదిరిస్తున్నాడని, అలాంటి బెదిరింపులకు భయపడేది లేదని లోకేశ్ పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. “53 రోజులు మా నాయకుడిని జైల్లో పెట్టి ఏం సాధించారు? మీ కంటే ముందు చాలా మంది పెద్ద మాటలు మాట్లాడారు, వారి పరిస్థితి ఏమైందో గుర్తుంచుకోవాలి. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదు” అని హెచ్చరించారు. ‘వై నాట్ 175’ అన్నవారు ఇప్పుడు ‘టీమ్ 11’కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు.తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుందని, పార్టీని ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు.

# ఇది స్కామ్ కాకపోతే మరేమిటి? ప్రపంచంలో ఎక్కడైనా ఉందా? ఇది మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్!

చేయడం మంచి పద్ధతి కాదు..” అని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిప్పులు చెరిగారు.చంద్రబాబు సర్కారు అసంబద్ధ నిర్ణయం భవిష్యత్తు తరాలకు పెను శాపంగా మారుతుందని హెచ్చరించారు. భూమి.. మెడికల్ కాలేజీ.. ఆస్పత్రి.. అన్నీ ప్రభుత్వానివే.. ఉద్యోగులూ గవర్నమెంట్‌వారే.. చివరకు జీతాలు ఇచ్చేదీ ప్రభుత్వమే..! ప్రయోజనం పొందేది మాత్రం ప్రైవేట్ వ్యక్తులు..! ఇది స్కామ్ కాకపోతే మరేమిటి? ప్రపంచంలో ఇలా ఎక్కడైనా ఉందా..? ఇది మదర్ ఆఫ్ ఆల్ స్కామ్స్..! అని మండిపడ్డారు.కొత్త వైద్య కాలేజీలు, ఆస్పత్రులను కట్టబెట్టడమే కాకుండా ఒక్క జీతాల రూపంలోనే రూ.1,200 కోట్ల ప్రజాధనాన్ని ప్రైవేట్ వ్యక్తులకు చంద్రబాబు దోచి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రూ.5 వేల కోట్లతో ప్రభుత్వమే ఆ మెడికల్ కాలేజీలను పూర్తి చేసే వీలున్నా స్కామ్‌ల కోసం ప్రైవేట్‌పరం చేస్తున్నారని మండిపడ్డారు.పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో%-%ఆర్డినేటర్లతో కూడిన 40 మంది నేతల బృందంతో గురువారం లోక్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమం, కోటి సంతకాల సేకరణను వివరించారు.మెడికల్ కాలేజీల విషయంలో ఈ ప్రభుత్వం ఎలాగైనా తన నిర్ణయం మార్చుకునేలా చూడాలని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకోవాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అన్ని వివరాలతో ఒక వినతిపత్రం సమర్పించారు. గవర్నర్‌తో సమావేశం ముగిసిన తర్వాత లోక్‌భవన్ వద్ద వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు.చంద్రబాబు సర్కారు చేస్తున్న అన్యాయాలు, మోసాలు, స్కామ్‌లను గవర్నర్ దృష్టికి తేవడంతోపాటు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ఆయనకు అర్థమయ్యేలా వివరించామని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై గవర్నర్ చాలా బాధపడ్డారని.. సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..

**ప్రజల మనోభావాలు గవర్నర్‌కు నివేదించాం**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో చంద్రబాబు చేస్తున్న అన్యాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షను కూడా ఆయనకు తెలియజేశాం. ఈరోజు ఒక చరిత్రాత్మక ఘట్టం. ఏకంగా 1,04,11,136 సంతకాలు సేకరించాం. దేశ చరిత్రలో కూడా ఇలాంటి ఉద్యమం జరిగి ఉండదేమో. గత అక్టోబరు 7న ప్రజా ఉద్యమ కార్యాచరణను ప్రకటించాం.అక్టోబరు 10 నుంచి ఈనెల 10 వరకు ప్రతి గ్రామం, పట్టణం, ప్రతి వార్డులో రచ్చబండ కార్యక్రమాల ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. వారిని ఉద్యమంలోకి తీసుకువచ్చాం. వాళ్ల సంతకాలు తీసుకున్నాం. నవంబర్ 12న ఒకసారి, మళ్లీ ఈనెల 10న మరోసారి అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాం. 10న ర్యాలీల తర్వాత కోటి సంతకాల పత్రాలను జిల్లా కేంద్రాలకు తరలించాం. అక్కడ డిసెంబరు 15న ర్యాలీలు నిర్వహించి వాటిని ప్రజలకు చూపాం.

# ‘కేసీఆర్ ఎలా ఉన్నారు?’

ఆరా తీశారు. తనను కలిసిన బీఆర్ఎస్ ఎంపీలతో “కేసీఆర్ ఎలా ఉన్నారు? ఆరోగ్యం ఎలా ఉంది? జాగ్రత్తగా చూసుకోమని చెప్పండి. ఈ మాట నేను ప్రత్యేకంగా చెప్పానని ఆయనకు తెలియజేయండి” అని మోదీ సూచించారు. పార్లమెంట్‌లోని ప్రధాని కార్యాలయంలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్‌రావు ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సిరిసిల్ల వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి-365బిని వేములవాడ మీదుగా కోరుట్ల వరకు పొడిగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ అంశాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే కేంద్రం దృష్టికి తెచ్చారని, గతంలో కేంద్ర మంత్రి ఒకరు హామీ ఇచ్చారని వారు ప్రధానికి గుర్తుచేశారు. ఈ రహదారి విస్తరణతో వేములవాడ క్షేత్రానికి ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతుందని వివరించారు.ఈ క్రమంలో మిడ్ మానేరుపై ధవళేశ్వరం తరహాలో రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి నిర్మించాలని, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టు పనుల్లో సహకరించాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలన్నీ విన్న తర్వాత ప్రధాని మోదీ.. కేసీఆర్ బాగోగుల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం మస్కట్‌లో ఒమన్ సుల్తాన్ హైథమ్ బిన్ తారిఖ్‌తో సమావేశమయ్యారు. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చించారు. ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి అందుబాటులో ఉన్న మార్గాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. అంతకుముందు అల్ బకారా ప్యాలెస్‌కు చేరుకున్న మోదీకి సుల్తాన్ ఘనంగా స్వాగతం పలికారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ప్రాంతీయ శాంతి, సుస్థిరత పట్ల తమ అంకితభావాన్ని ప్రకటించారు. రక్షణ రంగంలో పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని తీర్మానించారు. భారత్, ఒమన్ మధ్య చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వెనుక సుల్తాన్ కృషి దాగి ఉందని మోదీ కొనియాడారు. ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఒప్పందం ఇరుదేశాల సంబంధాల్లో నూతన, సువర్ణ అధ్యాయం అని అభివర్ణించారు. రెండుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులను పెంచడంపై ఒమన్ సుల్తాన్‌తో చర్చించినట్లు తెలిపారు. ఇంధనం, అరుదైన ఖనిజాలు, వ్యవసాయం, ఎరువులు, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో సంబంధాలను మరింత మెరుగుపర్చుకోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అలాగే ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు బలపడేలా కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు వివరించారు. భారత్-ఒమన్ వాణిజ్యం 10 బిలియన్ డాలర్లు దాటడం పట్ల మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఇంధన రంగాల్లో ఒప్పందాలు, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టులపై మోదీ, సుల్తాన్ మధ్య సంప్రదింపులు జరిగినట్లు భారత విదేశాంగ శాఖ పేర్కొంది. మరోవైపు భారత్, ఒమన్ మధ్య ప్రతినిధుల స్థాయిలోనూ చర్చలు జరిగాయి. మరోవైపు, మారిటైమ్ హెరిటేజ్, మ్యూజియమ్స్, వ్యవసాయం%-%అనుబంధ రంగాలు, ఉన్నత విద్యకు సంబంధించిన పలు అవగాహనా ఒప్పందాలపై(ఎంఓయూ) భారత్, ఒమన్ సంతకాలు చేశాయి. సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం(సెపా)తో 21వ శతాబ్దంలో భారత్, ఒమన్ సంబంధాలకు నూతన శక్తి, విశ్వాసం సమకూరుతాయని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. ఆయన మస్కట్‌లో ఇండియా-ఒమన్ బిజినెస్ ఫోరమ్ సదస్సులో ప్రసంగించారు. ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని, స్వేచ్ఛా వాణిజ్యం ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. దీని ప్రభావం రాబోయే కొన్ని దశాబ్దాలపాటు ఉంటుందని అన్నారు. ప్రగతిశీలం, స్వయం చోదకమే భారత్ స్వభావం అని వ్యాఖ్యానించారు. భారత్ అభివృద్ధి సాధిస్తే తమ మిత్రదేశాలు సైతం అభివృద్ధి బాటలో నడుస్తాయన్నారు. భారత్ త్వరలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారనుందని, దీనివల్ల ప్రపంచం మొత్తం లబ్ధి పొందుతుందని వివరించారు. అంతకంటే ఎక్కువగా ఒమన్‌కు లాభం కలుగుతుందని పేర్కొన్నారు. ఒమన్ తమకు సన్నిహిత మిత్రదేశమని గుర్తుచేశారు. భారతదేశ ప్రగతి చరిత్రలో భాగస్వాములుగా మారాలని ఒమన్ కంపెనీలకు మోదీ పిలుపునిచ్చారు. ఇండియాలో కీలక రంగాల్లో అభివృద్ధికి అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో ముందుకు రావాలని సూచించారు. 21వ శతాబ్దంలో భారత్ భారీ నిర్ణయాలు, వేగవంతమైన నిర్ణయాలు తీసుకుంటోందని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు.

# ఎస్టీ రైతులకు రాయితీ పై పురుగుమందుల పంపిణీ



**యర్రగొండపాలెం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** మండలం లోనీ కాశీ కుంట తండా లో "ధర్తీ అభ జన్జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (D A J G U A)µ' క్లస్టర్ డెమోన్ స్ట్రేషన్( C D) పథకం కింద కాశీ కుంట తండా గ్రామం లో ఖరీఫ్ 2025 సీజన్ లో ఆముదం పంట సాగు చేసిన 25 మంది ఎస్టీ రైతులకు 90 శాతం రాయితీ పై పురుగుమందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ, రాష్ట్రం లో నూనె గింజల సాగు ప్రోత్సాహం అందించే దిశలో భాగంగా ఎస్టీ రైతులకు పెట్టుబడి ఆసరాగా ఈ పథకం ప్రవేశపెట్టారు. ఈ పథకం లో ఆముదం పండించే రైతులకు పెట్టుబడి సాయం గా 90 శాతం రాయితీ పై పురుగుమందులు పంపిణీ చేయడం జరిగింది. అంతే కాకుండా రైతులు వారి పంట కాలం పూర్తయ్యే వరకు వారికి సాంకేతిక శిక్షణ కూడా ఇవ్వటం జరుగుతుంది అని తెలిపారు.ఈ అవకాశాన్ని 25 మంది ఎస్టీ రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశీ కుంట తండా సర్పంచ్ మూడవత్ మంత్రు నాయక్, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతం చేయాలని ర్యాలీ

డాక్టర్ లు జగదీష్ నాయక్, స్నేహ రెడ్డి



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** రాజేంద్రపాలెం 70 హౌస్ పోలియో బూతులను ఏర్పాటు చేయడం జరిగిందని వైద్యాధికారులు జగదీష్ నాయక్ స్నేహారెడ్డి అన్నారు. శనివారం మండలంలో ఈనెల 21న నిర్వహించే పల్స్ పోలియో విజయవంతం చేయాలని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ పల్స్ పోలియో బూతులకు వెళ్లి పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ ప్రశాంత్ కుమార్ పిహెచ్ఎన్ భాగ్యవతి హెచ్ వి లక్ష్మి హెల్త్ అసిస్టెంట్లు ఏఎన్ఎంలు ఎమ్మెల్ హెచ్ పి ఎస్ లు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శైలదేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తుని విరాళం



**శ్రీశైలం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు కె. శ్రీనివాసులు, హైదరాబాద్ వారు అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,01,116 /-లను అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి సి. హెచ్. శ్రీనివాసరెడ్డికి అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# ధర్మాన్ని మనం కాపాడితే అది మనల్ని రక్షిస్తుంది

రామనంద స్వామి, కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ వెంకటరమణ





**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కృష్ణాపురం ఆశ్రమాధిపతి రామానంద స్వామి, కొయ్యూరు సీఐ బి శ్రీనివాసరావు, ప్రధాన వక్త ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారకు వెంకటరమణ మాట్లాడుతూ హిందూ ధర్మం సనాతనమైనది అన్నారు. చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు బానిస కాకుండా ప్రతి ఒక్కరూ కల్మషం లేని హృదయాలతో జీవించాలని సూచించారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం మహోన్నతమైనదని పేర్కొన్నారు. ఒక్కరినే దేవుడిగా పూజిస్తూ ఆరాధిస్తూ ఒకే గ్రంథం కలిగినది మతం అని, కానీ హిందూయిజం అనేది మతం కాదని ధర్మం అని తెలిపారు. నాలుగు వేదాలు అనేక ఉపనిషత్తులు, ముక్కోటి దేవతలను పూజించేది ఆరాధించేది భారతదేశంలోని హిందువులేనన్నారు. ఇతరులకు హాని తలపెట్టకుండా చట్టాలను గౌరవిస్తూ నడుచుకోవడమే ధర్మాన్ని పాటించమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కుటుంబ వ్యవస్థకు విలువ ఇవ్వాలని సూచించారు. స్వదేశీ వస్తువుల వినియోగం వాడకం అలవర్చుకోవాలని తెలిపారు. పర్యావరణ హితం కోరుతూ ప్లాస్టిక్ ను నియంత్రించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలు ధార్మిక సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి పనులపై ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక దృష్టి



**డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** కళాశాల ఆవరణలో నిర్మిస్తున్న వేదికకు 'కళాభారతి'గా నామకరణం చేయాలని స్పీకర్ సూచన నిరుపయోగంగా ఉన్న ఆర్.ఓ ప్లాంట్‌ను వెంటనే బాగుచేసి, విద్యార్థులకు తాగునీరు అందించాలని ఆదేశం కళాశాల ప్రహరీ గోడ, మెయిన్ గేట్ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు పెద్ద గేటు పక్కన విద్యార్థుల రాకపోకల సౌకర్యార్థం చిన్న గేటు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచన కళాశాల మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకూడదని స్పీకర్ స్పష్టీకరణ

# జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండోసారి నిమతులైన జ్యోతుల నవీన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన కురుకూరి చౌదరి ఆధ్వర్యంలో నీలాద్రి రావు పేట టిడిపి శ్రేణులు



**కాకినాడ జిల్లా జగ్గంపేటడిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించిన నీలాద్రి రావు పేట టిడిపి అధ్యక్షులు కురుకూరి చౌదరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు పాటుపడిన మా ప్రియతమ నాయకుడిని మళ్ళీ జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు ఎంతో ఆనందంతో ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాంద్రంకి రాంబాబు, నీలాద్రి రావు పేట ఎంపీటీసీ సభ్యులు దార బల్ల శివ గోవిందు యాదవ్, గండేపల్లి మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు కోరుకొండ శ్రీనివాస్, టిడిపి యువనేత కురుకూరి రమేష్, దార బల్ల వీరబాబు, ధార బల్ల అబ్బు, కందుల లోవ గంగాధర్, నక్క వెంకటేష్, కట్టు అప్పారావు, జలతారపు కృష్ణ, అద్దంకి శివయ్య, కందుల సురేష్, మేడిశెట్టి నాగు, అద్దంకి రాంబాబు, బోళ్ల గోపి, కంచుమర్తి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు తస్మాత్ జాగ్రత్త.!

కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** వాహనదారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అన్ని రికార్డులతో ప్రయాణాలు కొనసాగించాలని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలో భీమవరం చెక్పోస్ట్ వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహనదారులు మితిమీరిన వేగంతో ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. అధికారులు వాహనదారులకు ఫైన్లు వేసేది వారి భద్రత కోసమేనని వాటిని గుర్తించుకొని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి అన్ని అధికారులతో ప్రయాణాలు కొనసాగించాలన్నారు. ఈ ప్రాంతం నుండి ఎటువంటి అక్రమ కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని చెక్పోస్ట్ వద్ద సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మంప సబ్ ఇన్స్పెక్టర్ శంకర్రావు. హెడ్ కానిస్టేబుల్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దంపతులు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గణియా













**శ్రీశైలం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వద్ద వేద పండితులు భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దంపతులకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి విభూతి, కుంకుమ ధరింపజేసి ప్రదక్షిణ మార్గం ద్వారా ఆలయ అంతర్భాగానికి ఆహ్వానించారు. మొదటగా ధ్వజస్తంభానికి నమస్కరించి శివ సంకల్పం చేశారు. అనంతరం రత్నగర్భ గణపతి పూజ నిర్వహించారు. తరువాత మూలవిరాట్ శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి మహా మంగళహారతి, మంత్రపుష్పం అనంతరం పంచామృతాలతో శత రుద్రాభిషేకం, బిల్వార్చన, మల్లికా పుష్పాలతో మహా మంగళహారతి భక్తిశ్రద్ధలతో నిర్వహించి దర్శనం చేసుకున్నారు. తదుపరి నందీశ్వర దర్శనం చేసి, అర్చకుల చేత స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం వృద్ధ మల్లికార్జున స్వామి లఘుభిషేకం, సరస్వతి నది అంతర్వాహినిగా ప్రసిద్ధి చెందిన మల్లికాగుండం వద్ద శ్రీ స్వామివారి గర్భాలయ త్రిశూల దర్శనం చేసుకున్నారు. తదుపరి కుమారస్వామిని దర్శించుకున్నారు. తదుపరి భారత ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దంపతులు శ్రీ భ్రమరాంబ అమ్మవారి ముఖ మండపంలో ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీచక్రానికి ఖడ్గమాలతో కుంకుమార్చన నిర్వహించి, షోడశోపచార పూజలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అనంతరం అమ్మవారి హారతి స్వీకరించారు. తరువాత వేదాశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేయగా, అమ్మవారి తీర్థ ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాలు మరియు శేష వస్త్రాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి భారత ఎన్నికల కమిషనర్ గారికి సమర్పించారు. అనంతరం గోకులంలో గోమాత పూజను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకున్నారు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ , జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా , జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ , జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తిక్ గారు, ఆలయ ఈఓ శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పరిరక్షించాలి

సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కూడ రాధాకృష్ణ డిమాండ్



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ పాడేరు మండలం ముల్లుమెట్ట గ్రామంలో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ: గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టం రద్దు చేసి వీబీ జీ రామ్ జీ బిల్లు- 2025 ను కేంద్రం తీసుకు వచ్చిందన్నారు. విపక్షాలు వ్యతిరేకించినా, బలవంతపు ఈ బిల్లుకు ఆమోదముద్రవేశారన్నారు. మహాత్మాగాంధీ పేరునుతొలగించడమే,కాకుం డా ఉపాధి హామీ హక్కును నీరుగార్చి గ్రామీణ కూలీల ఉపాధి హక్కును దెబ్బతీసే కుట్ర పన్నుతున్నారు. టీడీపీ, జనసేన పార్టీలు రాజ్యసభలో వ్యతిరేకించాలన్నారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకరం గా నీరుగార్చే కుట్రలను వ్యతిరేకించాలని, 2005 సంవత్సరం వామపక్ష ఉద్య మాల ఒత్తిడితో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని, కేంద్రం సాధారణ సంక్షేమ పథకంగా మార్చే ప్రయాత్నాలు చేయడాన్ని ఆయన ఖండించారు. వ్యవసాయ సంక్షోభంలో కనీసం 200 పనిదినాలు కల్పించాలని రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో వ్యవసాయం అటవీ ఉత్పత్తులపై ఆధారపడిన పేదలకు చట్టం జీవనాధారమణి, మోదీ ప్రభుత్వం భూస్వాములు,పెత్తందార్ల ఒత్తిళ్లకు తలొగ్గి ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, ఉపాధి చట్టాన్ని రక్షించుకోవడానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వంతాల కృష్ణ, విమల, స్వరూప, బాలరాజు, సుబ్బారావు, వినీత్, వరుణ్,తనీష్ తదితరలు పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం,ఎంపీడీవో ఏ. రాజు






**ఆలమూరు, డిసెంబర్ 20(అఖండ భూమి న్యూస్):** పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్‌ను సాధించాలనే సంకల్పానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఏ. రాజు పిలుపునిచ్చారు. ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే "స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలమూరులో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యమని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, పరిసరాల పరిశుభ్రత అత్యంత కీలకమని ఆయన నొక్కి చెప్పారు. ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని హెచ్చరించారు. గ్రామాల్లోని ప్రజలు ప్లాస్టిక్ సంచులకు బదులుగా గుడ్డ సంచులను వాడేలా చైతన్యం కలిగిస్తున్నామని తెలిపారు.నివాసాల నుండి ఉత్పన్నమయ్యే వ్యర్థాలను కేవలం చెత్తగా చూడకుండా, వాటిని ఉపయోగకరమైన వనరులుగా మార్చుకోవాలని ఆయన సూచించారు. తడి చెత్తను సేంద్రియ ఎరువుగా, పొడి చెత్తను రీసైక్లింగ్ కేంద్రాలకు పంపి ఆదాయం పొందే దిశగా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే రాష్ట్రం మొత్తం స్వచ్ఛాంధ్రగా మారుతుందని ఎంపీడీఓ రాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలమూరు సర్పంచ్ నేలపూడి లావణ్య కుమార్ రాజా, ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం, పంచాయతీ ఈవో కె. మోక్షంజలి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో పారిశుధ్యం పాత్రను వివరించారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడానికి ప్రతిజ్ఞ చేశారు.

# రావి మాను పాలెం పివిటిజి వీధిలో మంచినీటి సమస్య పరిష్కారం సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఎన్నో ఏళ్లుగా మంచినీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రావిమాని పాలెం ప్రజలుకు అధికారులు ఇచ్చిన మాట ప్రకారం మంచినీటి సమస్య పరిష్కారం చేశారని వెలగల పాలెం సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి తెలిపారు. మండలంలో వెలగల పాలెం పంచాయితీ పివిటిజి గ్రామమైన రావిమాను పాలెం లో నివాసం ఉంటున్న గిరిజనులు నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని తెలిపారు .అయితే గతంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ కరుణ జేఈ సాయి తమ ప్రాంతంలో పర్యటించి మంచి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఇచ్చిన మాట ప్రకారం మంచినీటి బోరును ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని తెలిపారు. శనివారం మంచిది బోరును గ్రామస్తులు సమక్షంలో ప్రారంభించమన్నారు. సందర్భంగా సంబంధిత అధికారులకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . మంచినీటి సమస్య పరిష్కారం కావడంతో పివిటిజే గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూడా కొండమ్మ పంచాయతీ వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు

# నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు రక్తదాన శిబిరం

మండల అధ్యక్షుడు "బడుగు రమేష్ బాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు నేడు పురస్కరించుకొని ఈ నెల 21న మండల కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది మండల అధ్యక్షుడు బడుగు రమేష్ బాబు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో రమేష్ బాబు మాట్లాడుతూ మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో ఆదివారం ఉదయం పదిగంటలకు రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందన్నారు. ఈ వ్యక్తిగత శిబిరానికి మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులు వైయస్ఆర్పి నాయకులు అభిమానులు వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పంచాయతీల అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్న నాయకులు హాజరై ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని బడుగు రమేష్ బాబు పిలుపునిచ్చారు

# ముస్తాబు తో పరిసరాల పరిశుభ్రత మెరుగు

సిహెచ్ స్కూల్ (1) ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** పాఠశాలల్లో పిల్లలు చదువు తో పాటు పరిసరాల పరిశుభ్రత అలవర్చుకోవటం ఏంతో ప్రయోజనం ఉంటుందని దీనిని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సి హెచ్ స్కూల్ ఒన్ ప్రధానోఫాధ్యాయులు సి హెచ్ శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ మాకాడ బాలరాజు లు అన్నారు. కొయ్యూరు సి హెచ్ స్కూల్ లో శనివారం సర్పంచ్, హెచ్ ఎం ఆధ్వర్యంలో విధ్యార్థులకు ప్రభుత్వం నూతనంగా అమలు చేసే "ముస్తాబు"కార్యక్రమాన్ని ఇక్కడ ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల విధ్యార్థులకు ముస్తాబు తో పరిసరాల పరిశుభ్రత, పరిరక్షణ పాటించటం ద్వారా కలిగే ప్రయోజనాలను అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ మనం పరిశుభ్రంగా ఉండటమే కాక మన ఆలోచన లో పరిశుభ్రంగా ఉండాలని అప్పుడే ఏదైనా మంచి ఫలితాలను వస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారి అంబటి నూకరాజు, పాఠశాల ఉపాధ్యాయులు గణబాబు, రాము, రామారావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన

చేతులు పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం

జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వర్లు నాయక్



**యర్రగొండపాలెం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని మదర్ థెరిస్సా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వర్లు నాయక్ విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత,చేతుల పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నపుడే విద్యపై దృష్టి పెట్టగలుగుతారన్నారు. అంటువ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు తినే ముందు, బహిర్భూమికి వెళ్లి వచ్చిన తర్వాత తప్పనిసరిగా చేతులు కడుక్కునేలా తర్ఫీదు నివ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన జనసేన నర్సీపట్నం ఇన్ ఛార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా కశింకోట మండలం తాళ్లపాలెం బంగారయ్య పేటలో నిర్వహించనున్న స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తాళ్లపాలెం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సూర్యచంద్రతో పాటు స్థానిక జనసేన నాయకులు పాల్గొన్నారు.

# అటల్ మోది సుపరిపాలన యాత్రకు బయలుదేరిన నాతవరం బిజెపి నాయకులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టుచున్న వాజ్పేయి విగ్రహ విగ్రహ ఆవిష్కరణలో భాగంగా శనివారం అనకాపల్లి జిల్లాల్లో ఏర్పాటు చేసిన అటల్ మోది సూపర్ పాలన యాత్రకు నాతవరం మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సబి కుమారస్వామి ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు బయలుదేరి వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సుపారపాలనలో నడవాలంటే బిజెపి పార్టీ ఎంతైనా అవసరమని అంత్యోదయ దిశగా దేశవ్యాప్తంగా ప్రతి పేదవాడికి ప్రభుత్వం నుండి వచ్చే పథకం అందే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రత తోనే ఆరోగ్యం



**జి.మాడుగుల, డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో డేవిడ్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం నుంచి జి.మాడుగుల మూడు రోడ్ల కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. రహదారులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచాలని, చెత్తను వేరు చేసి పారవేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు సందేశం ఇచ్చారు. ర్యాలీ అనంతరం మూడు రోడ్ల కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛత సందేశాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర%-%స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించి, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమూహ బాధ్యతగా స్వచ్ఛతను పాటించాలని ఎంపీడీవో డేవిడ్ రాజు పిలుపునిచ్చారు. పరిశుభ్రత పాటించడం వల్ల వ్యాధులు దూరమవుతాయని, గ్రామాల అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజకుమార్ విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణ, ఆర్డబ్ల్యూఎస్ జే విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి బాబురావు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు,స్థానికులు పాల్గొని స్వచ్ఛత ఉద్యమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తుని విరాళం



**శ్రీశైలం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వి తరణకు భక్తుల విరాళం అందించిన బి.వై. శ్రీనివాసన్,చిత్తూరువారుఅన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,001 /-లను అందజేశారు.ఈమొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేయడం జరిగింది.దాతకుతగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రంఅందజేయబడ్డాయి.

## శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తున్న దేవస్థానం





**శ్రీశైలం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణంకోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తుంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా సర్కారి సేవగా జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా శ్రీ జనయిత్రి నృత్యాలయ, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, తాండవ నృత్యకరీ, భో..శంభో, లింగాష్టకం, శివాష్టకం, అయిగిరినందిని, అఖిలాండేశ్వరి తదితర గీతాలకు, అష్టకాలకు హరితప్రవీణ్,అనిత, శరణ్య,హిమవర్ష, ధాత్రి,సహస్ర తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు.కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## ప్రజలను దోచుకునే పాలనకే కూటమి ప్రభుత్వం పరిమితం

నందికొట్కూరు వైస్సార్సీపీ సమన్వయకర్త.. డాక్టర్. దారా సుధీర్..



**నందికొట్కూరు డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైసీపీ సమన్వయకర్త డాక్టర్ దారా సుధీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.గత 18 నెలల పాలనలో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతు సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాల్సిన ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపులకే పరిమితమైందని మండిపడ్డారు. ఇటీవల చోటు చేసుకున్న బాలికల పాఠశాల చాక్లెట్ల ఘటనను ప్రస్తావిస్తూ, విద్యార్థినిలకు చాక్లెట్లు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. చాక్లెట్లు తిన్న అనంతరం అనారోగ్యం పాలవడం వెనుక కుట్ర ఉందా లేదా అన్నది ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే బాలుర గాంధీ మెమోరియల్ హైస్కూల్లో చెడిపోయిన గుడ్ల పంపిణీ పిల్లల ఆరోగ్యంపై నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఈ ఘటనలపై ఎంక్వయిరీ పేరుతో తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇంత జరుగుతున్నా పాలకులు నిమ్మకు నీరెక్కినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం 2029లో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి చూస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్‌తో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా లీగల్ సెల్ జనరల్ సెక్రటరీగా సూర్య ప్రకాశరావు



**శంఖవరం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన న్యాయవాది కూచిమంచి సూర్య ప్రకాశరావును వైసీపీ జిల్లా లీగల్ సెల్ జనరల్ సెక్రటరీగా పార్టీ కార్యాలయం లేఖ విడుదల చేసింది. సూర్య ప్రకాశరావు ఇప్పటికే న్యాయవాదిగా పలువురికి సేవలు అందించడం తోపాటు, వైసిపి కార్యకర్తగానూ, పార్టీ కార్యకర్తలకు న్యాయ సలహాలు అందిస్తూ విశేష సేవలు అందిస్తున్నారు. సూర్య ప్రకాశరావు సేవలను గుర్తించిన ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు సిఫార్సు మేరకు జిల్లా లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమిస్తూ వైసిపి కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ సందర్భంగా సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ తొలినాళ్ళ నుండి వైఎస్సార్ అంటే అభిమానమని, ప్రత్తిపాడు నియోజకవర్గంలో ముద్రగడ నీతి, నిజాయితీలకు నిలువుటద్దం లాంటి వారిని, ఆయన స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి ఆకర్షితుడిని అయ్యానని అన్నారు. పార్టీ కార్యకర్తలకు న్యాయ సలహాలు, సూచనలు చేసేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటానని, తనకు ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు లకు సూర్య ప్రకాశరావు కృతజ్ఞతలు తెలిపారు.

# గాడ్సే వారసులైన భాజపా పాలకులు జాతికి ,జాతి పితకు క్షమాపణ చెప్పాలి

కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త

ఎం రాధాకృష్ణ డిమాండ్.



**చిలకలూరిపేట డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఏ దేశంలోనైనా ప్రజలు, పాలకులు, నాయకులు జాతిపితను జాతీయ భాషను, జాతీయ గీతాన్ని గౌరవించి అభిమానిస్తే దురదృష్టవశాత్తు మన దేశ పాలకులు, కొంతమంది నాయకులు వారిని అనుసరించే ప్రజలు ప్రపంచ ప్రజల నీరాజనాలు అందుకుంటున్న భారత జాతిపిత మహాత్మా గాంధీజీ పట్ల గౌరవ రహితంగా, అవమానకరంగా వ్యవహరించడం దురదృష్టకరమని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. జాతిపితను పొట్టన పెట్టుకున్న గాడ్సే కి గుడి కట్టి పూజించే వారి వారసుల అహంకారానికి పైశాచికత్వాని కి భాజపా పాలకులు తీసుకున్న నిర్ణయం నిదర్శనం అని అన్నారు. గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీలకు, నిరుపేద శ్రామికులకు ఆకలి బాధ తీర్చి సంవత్సరం అంతా పట్టెడన్నం పెట్టే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీజీ పేరుని తొలగించడం అత్యంత బాధాకరం, దురదృష్టకరం అని ఆవేదనతో అన్నారు. భాజపా పాలకులు తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా జాతిపిత తో పాటు భారత జాతిని కూడా అవమానించి నట్లు అయిందని అన్నారు . గాంధీ పేరు వినపడితే ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీయే గుర్తుకొస్తున్నారని అందుకే ఈ గొప్ప పథకానికి జాతి పిత మహాత్మా గాంధీజీ పేరును తొలగించి అవమానించారని అన్నారు.. ప్రజలకు ఉపయోగపడే కొత్త పథకాలు ప్రవేశపెట్టడం చేతకాని భాజపా ప్రభుత్వం పాత పథకాలకు పేర్లు మార్చడం, వాటిని వారే ప్రవేశపెట్టినట్లు భావిస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ పేరు వినపడితేనే సింహం కలలోకి వస్తే గజ గజ వణికి పోయే గజరాజు ల వలె భారతీయ జనతా పార్టీ పాలకులు వణికి పోతున్నారని ఎద్దేవా చేశారు. సమస్యల పట్ల స్పందించవలసిన రాష్ట్రానికి చెందిన అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు బాబు జగన్ పవన్లు జాతిపిత పేరును తొలగించి అవమానిస్తుంటే ఖండించవలసింది పోయి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.జాతిపితను అవమానించినా నోరు మెదపక పోవడం మన రాష్ట్ర నాయకుల, పార్లమెంటు సభ్యుల దైన్యానికి నిదర్శనమని విమర్శించారు. కేంద్ర పాలకులు తక్షణమే తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించు కొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు కొనసాగించాలని చేసిన పొరపాటుకు తీసుకున్న తప్పుడు నిర్ణయానికి జాతికి, జాతిపితకు బహిరంగ క్షమాపణ చెప్పాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు. జాతిపితను అవమానించడం వంటి సంస్కారహీనమైన మోడీజీ పాలన చూసి భరతమాత కన్నీళ్లు పెట్టుకునే దుస్థితి వచ్చిందని ఆవేదనతో అన్నారు. బాబు జగన్ పవన్లు వారి పార్టీల పార్లమెంటు సభ్యులు మహాత్మా గాంధీ పేరు తొలగించే ప్రక్రియను వ్యతిరేకిస్తే చట్టరూపం దాల్చే అవకాశం లేదని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి కొత్తగా పెట్టిన పేరును వై తప్పు పోకుండా వరుసగా పదిసార్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కానీ హోం మంత్రి అమిత్ షా కానీ చెప్పగలరా అని ప్రశ్నించారు.

# కేజీబీవీలో ముస్తాబ్ , స్వచ్ఛ్ భారత్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్, పల్స్ పోలియో






పరిసర ప్రాంతాలు స్వచ్ఛంగా ఉంటేనే విద్యార్థుల భవిష్యత్తు

రెండు చుక్కల పోలియోతో వ్యాధి నివారణ తొలగిద్దాం

ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

**పుల్లల చెరువు డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లలో విద్యార్థులకు చదువు తో పాటు పరిసరాల పరిశుభ్రత అలవర్చుకోవటం ఎంతో ప్రయోజనం ఉంటుందని దీనిని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ లీల్లీ ప్రకాష్ వాణి అన్నారు. పుల్లల చెరువు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ప్రిన్సిపాల్ లీల్లీ ప్రకాష్ వాణి ఆధ్వర్యంలో విధ్యార్థులకు ప్రభుత్వం నూతనంగా అమలు చే కేజీబీవీలో కేజీబీవీలోనే "ముస్తాబు"కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల విధ్యార్థులకు ముస్తాబు తో పరిసరాల పరిశుభ్రత, పరిరక్షణ పాటించటం ద్వారా కలిగే ప్రయోజనాలను అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ మనం పరిశుభ్రంగా ఉండటమే కాక మన ఆలోచన లో పరిశుభ్రంగా ఉండాలని అప్పుడే ఏదైనా మంచి ఫలితాలను వస్తాయని ప్రిన్సిపల్ అన్నారు.

**పరిసరాల శుభ్రత తోని ఆరోగ్యం**

ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే "స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్" కార్యక్రమంలో భాగంగా శనివారం పుల్లల చెరువు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా , ప్రిన్సిపల్ లీల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యమని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, పరిసరాల పరిశుభ్రత అత్యంత కీలకమని ప్రిన్సిపల్ నొక్కి చెప్పారు. పుల్లల చెరువు ఉపాధి హామీ ఎపిఒ మోషే ముఖ్య అతిథులుగా పాల్గొని స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గురించి విద్యార్థులకు వివరిస్తూ ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు గాని గ్రామ ప్రజలు గాని ప్లాస్టిక్ సంచులకు బదులుగా గుడ్డ సంచులను వాడేలా చైతన్యం కలిగిస్తున్నామని తెలిపారు. అలాగే రిటైర్డ్ ఆర్మీ ,(బుజ్జి) మాట్లాడుతూ నివాసాల నుండి ఉత్పన్నమయ్యే వ్యర్థాలను కేవలం చెత్తగా చూడకుండా, వాటిని ఉపయోగకరమైన వనరులుగా మార్చుకోవాలని ఆయన సూచించారు. తడి చెత్తను సేంద్రియ ఎరువుగా, పొడి చెత్తను రీసైక్లింగ్ కేంద్రాలకు పంపి ఆదాయం పొందే దిశగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇంతోలాగా తమ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే పాఠశాల ఇల్లు మొత్తం స్వచ్ఛాంధ్రగా మారుతుందని వారు స్పష్టం చేశారు.

**పోలియో చుక్కలు వేద్దాం... భవి తరాన్ని నిలబెడదాం**

ఈ కార్యక్రమంలో పాల్గొన గవర్నమెంట్ హాస్పటల్ సూపర్నెంట్ డాక్టర్ శ్రీనాథ్ పల్స్ పోలియో చుక్కలు గురించి విద్యార్థులకి వివరిస్తూ 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు (ఒపీవీ ఓరల్ పోలియో వ్యాక్సిన్) వేయడం ద్వారా పోలియో వ్యాధిని నిర్మూలించడానికి భారతదేశంలో 1995లో ప్రారంభించబడిన ఒక ముఖ్యమైన ప్రజా ఆరోగ్య కార్యక్రమం, ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఓ ఆ ఓ ) పోలియో నిర్మూలన లక్ష్యంలో భాగం, దీని ద్వారా దేశవ్యాప్తంగా పిల్లలందరికీ వ్యాక్సినేషన్ అందించడం జరుగుతుంది, భారతదేశం 2014లో పోలియో రహిత దేశంగా ప్రకటించబడింది. పోలియో అనేది శాశ్వత అంగవైకల్యానికి దారితీసే ప్రమాదకరమైన వ్యాధి. ఈ కార్యక్రమం ద్వారా కోట్లాది మంది పిల్లలు పోలియో బారి నుండి రక్షించబడ్డారు, ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్య విజయానికి నిదర్శనం అని ప్రిన్సిపల్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి, డాక్టర్ శ్రీనాథ్, ఉపాధి హామీ ఎపిఒ పి మోషే, రిటైర్డ్ ఆర్మీ (బుజ్జి ) గవర్నమెంట్ హాస్పిటల్స్ స్టాఫ్, కేజీబీవీ ఉపాధ్యాయినీలు విద్యార్థులు పాల్గొన్నారు..

# బపురువాక గ్రామాన్ని బంగారు వాక గ్రామంగా తీర్చిదిద్దుకుందాం

డా? ఉమర్ ఆలీషా





**శంఖవరం, డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** గౌరవ గ్రామాన్ని బంగారు ఒక గ్రామంగా తీర్చిదిద్దుకొందామని ఉమర్ అలీషా పిలుపునిచ్చారు అహ్మద్ అలీషా మాట్లాడుతూ ఆనాటి కాలంలో ఈ బవురువాక గ్రామానికి రావాలంటే చాలా కష్టమయ్యేది. అలాంటి సమయంలో శ్రీ మొహిద్దీన్ బాషా రెండు చక్రాల వాహనంతో అరగంటలో వచ్చేసేవారు, అచ్చట కనిపించేవారు ఇక్కడ కనిపించేవారు. అలాంటి మహనీయమూర్తి వచ్చి పాదము మోపి ఈ ప్రదేశం పావనం చేశారు. ఈ ప్రాంతంలో ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయములను కల్పించారు ఇచ్చట ప్రజలు అమాయకులు ఇచ్చటి ప్రజలను ఉద్ధరించడానికి సకల సదుపాచయములు కల్పిస్తూ జ్ఞానబోధ కూడా చేసి వారిని ఉద్ధరించారని చెప్పారు. హుస్సేన్నా మాట్లాడుతూ శ్రీమొహిద్దీన్ భాష గారు ఇక్కడి ప్రజల కష్ట సుఖాలను తెలుసుకోవడానికి వారిని రక్షించడానికి ఈ ప్రదేశానికి వచ్చారని ఇక్కడ ప్రజలు దాహార్తితో ఎంతో సతమతమయ్యే వారిని వారి కోరిక తీర్చడానికి ఈ ప్రాంతంలో మంచినీరు మంచినీటి బావిని తవ్వించారు. ప్రజల దాహార్తిని తీర్చారని దానికి ప్రజలెంతో ఆనందించారని చెప్పారు. గోసుల రమణ మాట్లాడుతూ వారి అనుభవాన్ని వినిపించారు. మండా అప్పారావు సర్పంచ్, బపురువాక మాట్లాడుతూ స్వామి వారు మాకెంతో మేలు చేశారని చెప్పారు పిట్టె అప్పారావు ఎమ్.పి.టి.సి. గారు మాట్లాడుతూ పీఠాధిపతులు మాకు రామాలయం కట్టించారని అలాగే మెడికల్ కార్యక్రమాలు నిర్వహించారని అందుకు గురువుగారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆశ్రమానికి సి.సి. రోడ్లు, ఏర్పాట్లలో సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. మతి దొడ్డి మంగయమ్మ మాకు సర్పంచ్ అమ్మగారు మాట్లాడుతూ శ్రీ స్వామి వారు ఆశీస్సులు ఇవ్వడానికి వారు మావెంటే మాతో ఉన్నారని, అలాగే ఉమర్ ఆలీషా మాకు భోజన వసతి, వైద్య సదుపాయాలు కల్పించారని కృతజ్ఞతలు తెలిపారు. పాకల చిన్నబ్బాయి మాట్లాడుతూ మొహియద్దీన్ బాష్ గారు సాక్షాత్ భగవంతుడు అవతారమని వారి లీలలు చూచి తరించారని మెకములు మధ్య జంతువుల మధ్య వారు శయనించేవారని నిజంగా వారు దేవుని స్వరూపమని చెప్పారు. శ్రీ నవమ పీఠాధిపతులు డా? ఉమర్ ఆలీషా మాట్లాడుతూ ఈ ప్రదేశం పవిత్రమైన ప్రదేశం ఇది బవురువాక కాదు బంగారు వాకగా చెప్పుకోవచ్చని చెప్పారు. నాల్గవ పీఠాధిపతి కహనెషావలి గారు పవిత్ర తాండవ నది రోడ్డున సంచరించి అచ్చటి ప్రజలను పునీతులను చేసారు. అలాగే వారి కుమారులు మొహియద్దీనా బ్బా కొండవాలు ప్రాంతంలో తపస్సు చేసి ఆ ప్రాంతాన్ని పునీతంచేసారు, అలాగే 8వ పీఠాధిపతులు ఈ బపురువాక ప్రదేశంలో నడయాడి ఈ ప్రాంతాన్ని పునీతం చేసారు. పవిత్ర మూర్తులు, మొహిద్దీన్ బాహ్షా గారు ఈ ప్రాంతాన్ని సందర్శించినపుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూచి ఈ ప్రాంతంలో మంచి నీటి బావిని త్రవ్వించి ఇక్కడ ప్రజల దాహార్తిని తీర్చారు. అవతారులు మనకు ఎప్పుడు సామాన్యంగా కనిపిస్తారు. కాని వారు చేసే అద్భుత కార్యాలు చూసి వారిని భగవత్స్వరూపంగా గ్రహించి తరించాలని చెప్పారు. మనకు అనేక బాధలు ఉంటాయని వాటి నుండి బయట పడటానికి పీఠాధిపతులను, గురవులను భగవంతుని దర్శించి వాటిని పొందిన తరువాత భక్తి కలిగి ఉండాలని సేవ దృక్పధం కూడా పెంచుకోవాలని అప్పుడే మన జన్మ ధన్యమవుతుందని చెప్పారు. మన కళ్ళతో ఈ సృష్టిని చూస్తున్నామని అలాగే సామాజిక సేవ, జ్ఞాన సేవ అనే రెండు నేత్రాలతో దర్శించి ధన్యులుగా వారిని అలాగే రాబోయే కాలంలో ఈ ప్రాంతంలో కూడా ఆశ్రయాన్ని నిర్మించుకొని ప్రజలకు సదుపాయాలన కల్పించుకుందామనని. సెలవిచ్చారు. అలాగే అడవులను నరక వద్దు అడవి జంతువులను చంపవద్దని ఆదేశించారు. అదే దైవసేవని ప్రతి ఒక్కరూ మూడు మొక్కలనే కాక ఇక్కడ ముప్పై మొక్కలను నాటి ప్రకృతిని రక్షించాలని అదియే భగవంతుని సేవయని గ్రహించాలని ఆశీర్వచనాలు అందజేసారు.వేదికను అలంకరించినవారు నవమ పీఠాధిపతి డా? ఉమర్ ఆలీషా అధ్యక్షత వహించగా బ్రదర్స్ అమ్మద్ ఆలీషా హుస్సేన్నా మరియు కుటుంబ సభ్యులు రమణ తూర్పు గోదావరి కన్వీనర్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉపాధ్యాయులు ఉద్దగిరి సోమరాజు అకాల మరణం,



**ప్రత్తిపాడు, డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు ఉద్దగిరి సోమరాజు శుక్రవారం అర్ధరాత్రి 1.30 సమయం లో తుది శ్వాస విడిచారు. అయనకు భార్య, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, గత కొన్ని సంవత్సరాల క్రిందట ఆయన భార్య మృతి చెందారు. అయన మరణం పట్ల ఉపాధ్యాయలోకం, విద్యార్థి లోకం శోక సముద్రం లో మునిగి పోయింది. ఏలేశ్వరం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంతోమంది వేలాది విద్యార్థులకు భూపతి పాలెం రెసిడెన్షియల్ స్కూల్లో ఉత్తీర్ణత స్థానాన్ని విద్యార్థులకు అవకాశాన్ని కల్పించి ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారు అంటే ఆ ఘనత సోమరాజు మాస్టర్ కే దక్కుతుందని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పలు పార్టీ నాయకులు అన్నారు. సోమరాజు మాస్టారు భౌతికాయాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ విజయబాబు సందర్శించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. సోమరాజు మాస్టర్ తో ఉన్న అనుబంధానికి డాక్టర్ ఎస్ విజయబాబు కంటతడి పెట్టి మనోవేదనకు గురి అయ్యారు. డాక్టర్ ఎస్ విజయబాబు మాట్లాడుతూ సోమరాజు మాస్టారు మృతి తీరనిలోటు అని ని ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత స్థానానికి చేరేలాగా అయన చేసిన కృషి అభినందనీయమని ఇటీవల కాలంలో ఫెన్షనర్లు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, తెలగా కాపుల సంక్షేమానికి ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. సోమరాజు మాస్టారు భౌతికయాన్ని సందర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, కౌన్సిలర్లు మూది నారాయణస్వామి, కోరాడ ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అనుసూరి నాగేశ్వరరావు, గోళ్ల నాగేశ్వరరావు, అలమండ మధు, రౌతు సహదేవుడు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెన్షనర్లు సంఘం నాయకులు, పట్టణంలో ప్రముఖ నాయకులు భౌతికయాన్ని సందర్శించారు.

## రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం యూరియా కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ పోతుల మోహనరావు







**కాకినాడ జిల్లా గండేపల్లి డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామ సచివాలయం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు యూరియా కార్డులను రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు యూరియా కార్డులను చేతుల మీదుగా రైతులకు అందించారు. ఈ యూరియా కార్డుల పంపిణీ ద్వారా రైతులకు యూరియా, ఎరువుల పంపిణీలో పారదర్శకత, క్రమబద్ధీకరణ తీసుకువస్తామని మోహనరావు తెలిపారు రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. అనంతరం గత 20 రోజుల క్రితం సింగరం పాలెం గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించిన ఫిల్టర్ వాటర్ ప్లాంట్ ను మోహనరావు పరిశీలించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు అక్కిన నాగేశ్వరరావు, అక్కిన సుదర్శన్ రావు, అక్కిన సురేంద్ర, అక్కిన బ్రహ్మాజీ, వీరబాబు గుంటుపల్లి బాలకృష్ణ, అక్కిన ధర్మరాజు, బోళ్ల దొరబాబు, బోళ్ల సతీష్, కుక్కల రమేష్, విహెచ్వో రాజ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జననేత జగనన్న పుట్టినరోజు వేడుకలలో అందరూ భాగస్వాములు కావాలి



**యర్రగొండపాలెం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** సంక్షేమ రథసారథి ఆంధ్రప్రదేశ్ ప్రజల అండ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నేడు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంపీపీలు జడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మండల కన్వీనర్లు సర్పంచులు వైయస్ కాంగ్రెస్ పార్టీలు వివిధ పదవులు ఉన్నటువంటి జిల్లా మండల గ్రామ నాయకులు జగనన్న అభిమానులు ఈ పుట్టినరోజు వేడుకలలో పాల్గొని జగనన్న పుట్టినరోజు వేడుకలను పండుగల జరుపుకోవాలని పెద్ద ఎత్తున తరలి రావాలని తాటిపర్తి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

## జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏరియా హాస్పిటల్ లో రహికేర్ డయాలసిస్ లో బ్లడ్ బ్యాంక్

డయాలసిస్ మేనేజర్ నాగార్జున నాయక్






**పుల్లల చెరువు డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ లో రహికేర్ డయాలసిస్ మేనేజర్ నాగార్జున నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం మన ప్రియతమ నాయకులు ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు జనహృదయ నేత జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం ఏరియా హాస్పిటల్ లో రహి కేర్ డయాలసిస్ సంబంధిత బ్లడ్ బ్యాంక్ క్యాంప్ ఏర్పాటు చేయటం జరుగుతుంది. కావున రేపు ఉదయం 10:00 గంటల కార్యక్రమం జరుగును. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు మరియు ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం అనంతరం ప్రభుత్వ వైద్యశాల నందు బ్లడ్ డొనేషన్ కార్యక్రమం కలదు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారు కావున యర్రగొండపాలెం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు,బూత్ కన్వీనర్లు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు,వార్డు మెంబర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షులు,సోషల్ మీడియా అధ్యక్షులు,సభ్యులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు,అందరూ ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరుచున్నామ.

## పవర్ గ్రిడ్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

హాజరైన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ





**ప్రత్తిపాడు, డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు సురక్షితమైన,స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న అమరజీవి జలధార జల జీవన మిషన్ వాటర్ గ్రిడ్ పథకం పనులకు శంకుస్థాపన కార్యక్రమం పెరవలి వద్ద ఘనంగా జరిగింది.వేల కోట్ల రూపాయల నిధులతో నిడదవోలు నియోజకవర్గంలోని పెరవలి గ్రామం సమీపంలో చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్‌కు వరుపుల సత్యప్రభ రాజా,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి,శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ ద్వారా నీటి కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఈ పథకం కీలక పాత్ర పోషిస్తుందన్నారు.కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె అన్నారు.ప్రత్తిపాడు నియోజకవర్గంలో పలు సమస్యలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో ప్రస్తావించి నిధులు కేటాయించాలని కోరారు.

## నిండైన జీవితానికి రెండే చుక్కలు

తెలుగు యువత అధ్యక్షులు సయ్యద్ నిజాం



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** నిండైన జీవితానికి రెండే చుక్కలు చాలు అని బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు సయ్యద్ నిజాం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియో 1 సంవత్సరం నుండి5.సం. చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలిమీ ఇంటికి దగ్గరగా ఉన్నపోలియో నిర్మూలన కొరకు ఏర్పాటు చేసిన కేంద్రాలకు మీ చిన్నారులను తీసుకెళ్లి పోలియో చుక్కలు 1.నుండి 5.సం. లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి ఇది మీ బిడ్డ పోలియో మహమ్మారి బారిన పడకుండా అంగవైకల్యాన్ని ఎదుర్కొనే ఏకైక మార్గం పోలియో చుక్కలు వేయిద్దాం చిన్నారులను పోలియో మహమ్మారి నుండి కాపాడుదాం అని తెలియజేశారు

## గజ్జెనపూడి,అచ్చంపేట గ్రామాల్లో పర్యటించిన ముదునూరి

పలు కుటుంబాలకు పరామర్శ,ఆర్థిక సాయం







**ప్రత్తిపాడు, డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం గజ్జెనపూడి గ్రామంలో నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు శనివారం పర్యటించారు.స్థానిక పార్టీ నాయకులకు,కార్యకర్తలతో కలిసి పలు కుటుంబాలను పరామర్శించడంతో పాటు ఆర్థిక సాయం అందించారు.గజ్జెనపూడి గ్రామానికి చెందిన చంద్రాడ ఆశీర్వాదం కుటుంబాన్ని పరామర్శించారు.పోతులూరు గ్రామ సర్పంచ్ బొందు రాంబాబు కుటుంబ సభ్యులు ఆశీర్వాదం ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందారు.వారి కుటుంబాన్ని పరామర్శించిన మురళి రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి ట్రస్ట్ నుండి రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గజ్జనపూడి ఎంపీటీసీ మొల్లి వీరబాబు,వైసీపీ సీనియర్ నాయకులు అనకాపల్లి నూకరాజు,చంద్రాడ రాజు,వైస్ ప్రెసిడెంట్ చంద్రాడ అర్జునుడు,చంద్రాడ అచ్చుత్,గుమ్మల నాగేశ్వరావు,కొణిపూడి అబ్బాయి,ధర్మవరం ఎంపీటీసీ నానిపల్లి చంటి,బొల్లు నాగేశ్వరరావు,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.అలాగే శంఖవరం మండలం అచ్చంపేట గ్రామంలో లొడగల నాగమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు.

## విశ్వామిత్ర శిక్షణ తరగతులు



**చెరుకుపల్లి, డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో పన్ను వసూళ్లను నూటికి నూరు శాతం లక్ష్యాలను సాధించాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో విశ్వామిత్ర ఒకరోజు శిక్షణ తరగతులను ఆయన నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఆదాయ వనరులను ఏ విధంగా పెంపొందించుకోవాలి, ఆస్తులను ఏ విధంగా గుర్తించాలి, వాటిని ఏ విధంగా డిజిటలైజేషన్ చేయాలి, ప్రభుత్వ సర్వే విధానంలో ఏర్పడే అవరోధాలను ఏ విధంగా అధిగమించాలి అని విషయాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ట్రైనర్స్ శ్రీ గోపాలకృష్ణ, ఏసన్న ,భరత్, నరేష్ ను మాట్లాడుతూ ప్రతి పంచాయతీ పరిధిలో ఆదాయం ముందుగా గుర్తించాలని వాటిని నూటికి నూరుపాళ్ళు లక్ష్యాలను సాధించే విధంగా చిత్తశుద్ధితో ఏ విధంగా నిర్వర్తించాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు కే జి ఎస్ శ్రీనివాసన్, రహమాన్, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## కొత్తపేట డీఎస్పీ ఆలమూరు పోలీసు స్టేషన్ తనిఖీ.






**ఆలమూరు,డిసెంబరు 20(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు పోలీసు స్టేషన్ ను కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ శనివారం వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులను పరిశీలించారు. స్టేషన్లోని పెండింగ్ కేసుల వివరాలతో పాటు, పోలీసు రికార్డులు, పెండింగ్ ఫైళ్లను ఆయన తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, పోలీసులు పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ స్టేషన్కు వచ్చే ప్రజలతో పోలీసులు మర్యాదగా మాట్లాడాలన్నారు. ప్రజల సమస్యలు విన్న తర్వాత వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు,లా అండ్ ఆర్డర్ గురించి, రౌడీ షీటర్ ల గురించి, సస్ పెక్టెడ్ గురించి, వెల్ ఫేర్ గురించి తనిఖీ చేసారు.రాబోయే డిసెంబర్ 31 కి, సంక్రాంతి కి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ పోలీసులకు తెలిపారు.ఆయన వెంట రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ ఉన్నారు.

## లింగంపర్తి హైస్కూల్లో బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమంలో సీడీపీఓ పద్మావతి





**ఏలేశ్వరం, డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్తిపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో పద్మావతి ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా పాఠశాల విద్యార్థులు,ఐ సి డి యస్ ఆధ్వర్యంలో వందేమాతర గీతాన్ని ఆలపించి,బాల్య వివాహ నిర్మూలనకై ప్రతిజ్ఞ చేపట్టారు.ఈ సందర్భంగా సీడీపీఓ పద్మావతి మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమాన్ని నవంబర్ 27 నుండి మార్చి 8 వరకు మూడు దశల్లో నిర్వహిస్తున్నామని,నియోజకవర్గం వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.చిన్నతనంలో పెళ్లి చేసుకోవడం వల్ల చట్టపరమైన సమస్యలతో పాటు ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు.బాల్య వివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు నిండకుండా వివాహం చేస్తే చట్ట రీత్యా నేరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది దేవి,సూపర్వైజర్ కె సూర్య కుమారి,పలువురు అంగన్వాడీ సిబంది,పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మండలం సున్నిపెంటలో బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం



**శ్రీశైలం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం మండలం సున్నిపెంటలోని బూత్ నెంబర్ 17 లో అంగన్వాడి టీచర్ విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణముతో మరణించిన అంగన్వాడి టీచర్ పద్మ వారి కుటుంబానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఆర్థిక సహాయాన్ని మొత్తం ఇటీవల మరణించిన పద్మ కుటుంబానికి శ్రీశైలం మండలం ఇన్చార్జి యుగంధర్ రెడ్డి ఆదేశాల మేరకు 23 వేల ఆర్థిక సహాయాన్ని మొత్తం వారి కుటుంబ సభ్యులకు నాదెళ్ల రూపస్ అబ్బిరెడ్డి పలని స్వామి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది వారి కుటుంబ సభ్యులు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వారికి శ్రీశైలం మండలఇన్చార్జ్ యుగంధర్ రెడ్డి వారికి ఆర్థిక సహాయాన్ని అందుకున్న కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా వారికిధన్యవాదాలు తెలియజేశారు

## ఆరోగ్యకరమైన సమాజం కోసం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్.. స్వచ్ఛ దివస్



**శంఖవరం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రతి ఇల్లు, ప్రతి వాడ పరిశుభ్రత కలిగి ఉంటేనే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని, తద్వారా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్.. స్వచ్ఛ దివస్ లక్ష్యం నెరవేరుతుందని ఎంపిడిఓ జి కిషోర్ పేర్కొన్నారు. మండల కేంద్రం శంఖవరంలో ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్... స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎంపిడిఓ కిషోర్, పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడిఓ కిషోర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్... స్వచ్ఛ దివస్ కార్యక్రమం 3వ శనివారం ప్రత్యేకమైన రోజు అని, ప్రతి పౌరునిలోను పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పించడానికి, పాటించడానికి ఈ కార్యక్రమం రూపొందించారన్నారు. ప్రజలు ఇంటి ఆవరణలు, డ్రైనేజీలలోను చెత్త వెయ్యకుండా ఉన్నప్పుడే మురుగునీరు నిల్వ ఉండదని, దానివల్ల మానవాళికి హాని చేసే క్రిమి కీటకాదులు తొలగిపోతాయన్నారు. అనంతరం పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా డ్రైనేజీల శుభ్రత, చెత్త తొలగింపు వంటి అంశాలలో క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శి అప్పలరాజుకు, పారిశుద్ధ్య సిబ్బందికి ఎంపిడిఓ కిషోర్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి అనంత సత్య, వీఆర్వో వీరలక్ష్మి, మహిళా పోలీస్ దుర్గాదేవి, వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్ కుమార్, వ్యవసాయ శాఖ సహాయకులు క్రాంతి, డిజిటల్ అసిస్టెంట్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రత ను ప్రతి ఒక్కరు పాటించాలి







**క్రిష్ణగిరి డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని ఎంపీడీవో మోహన్ కుమార్ సూచించారు. మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యాలయాల్లో అధికారులు తమ కార్యాలయాలను మొదట పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్త వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ పాడేయకూడదన్నారు. ప్రజలు అధికారులు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చేస్తే రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు గ్రామ కార్యదర్శి లచ్చప్ప, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తుని విరాళం



**శ్రీశైలం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తుని విరాళం గా యం.పరబ్రహ్మం, ప్రకాశం వారు అన్న ప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,001 /-లను అందజేశారు.ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి వారికి అందజేయడం జరిగింది.దాతకుతగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## ట్రూత్ కాన్ఫరెన్స్ టీం వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు







**ముమ్మిడివరం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** యేసుక్రీస్తు లోక రక్షకుడని ప్రేమ, సోదరభావం, సామరస్యం ఆయన బోధన సారమని పలువురు పాస్టర్లు అన్నారు. శనివారం ముమ్మిడివరం ఎస్ వి ఫంక్షన్ హాలులో ట్రూత్ కాన్ఫరెన్స్ టీం వారి ఆధ్వర్యంలో ముమ్మిడివరం మంజీరా హాస్పటల్ అధ్యక్షతన క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో మంజీరా హాస్పిటల్ డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ క్రిస్మస్ క్రైస్తవులకు అతి పెద్ద పండుగ అని, ప్రతి ఏడాది అందరూ కలిసి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ మంజీరా మాట్లాడుతూ ప్రేమ, శాంతి, కరుణ సమ్మిళితం క్రిస్మస్ అని, యేసుక్రీస్తు లోక రక్షకుడు అని, పరస్పరం ప్రేమ, శాంతితో నడిచి క్రీస్తు బోధనలను పాటించాలని సూచించారు. మంజీరా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రేమ్ చంద్ మాట్లాడుతూ మంజీరా హాస్పిటల్లో అధునాతనమైన టెక్నాలజీతో గైనకాలజీకి సంబంధించి గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీలు చేస్తున్నామని, అనుభవజ్ఞులైన డాక్టర్లతో రోగులకు నాణ్యతతో కూడిన వైద్యాన్ని అందిస్తున్నామని, పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం కేక్ కట్‌చేసి, క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జిల్లా ఫెలోషిప్ సెక్రటరీ యెహోషువ, సామ్యూల్ జ్యోతి, మరి కొంతమంది పాస్టర్లు ప్రార్థన చేశారు.

## విహార యాత్రలతో విజ్ఞానం, వినోదం కలుగుతాయి.

బ్రిలియంట్ హైస్కూలు ప్రిన్సిపాల్ బి.కుల్లాయప్ప

విజ్ఞాన విహార యాత్రకు వెళ్లిన బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థులు





**యర్రగొండపాలెం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** విజ్ఞాన విహార యాత్రలతో ,విజ్ఞానం,, వినోదం,మానసిక వికాసం కలుగుతాయని ఎర్రగొండపాలెం బ్రిలియంట్ హైస్కూలు బి.కుల్లాయప్ప గారు అన్నారు.శనివారం స్థానిక బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు చారిత్రాత్మక ప్రాంతాలైన కోటప్పకొండ,అమరావతి కి విజ్ఞాన యాత్రకు వెళ్లారు.విద్యార్థిని,విద్యార్థులు ,దేవాలయాల సందర్శన, ఆలయాల ప్రాముఖ్యత, అలనాటి కట్టడాల నిర్మాణం,అమరావతి మ్యూజియం, బుద్ధుని విగ్రహం,కృష్ణానది ప్రాముఖ్యత, గురించి ప్రత్యక్షంగా చూసి జ్ఞానం తో పాటు వినోదం పొందారు.అమరావతి కి విశిష్టమైన చరిత్ర ఉందని శాతవాహనుల కాలం లో అమరావతి ధరణి కోటగా పిలవబడి,గొప్ప పరిపాలన కేంద్రంగా ఉడేదని,శాతవాహునుల కాలం లో అమరావతి గొప్ప బౌద్ధ ఆధ్యాత్మిక ప్రాంతంగా శోభిల్లిందని ఆ తర్వాత ఇక్ష్వాకులు, పల్లవులు, చోళులు,విజయనగర రాజులు పరిపాలించిన విషయం పుస్తకాల ద్వారా చదువుకున్న విద్యార్థులు ఈ విజ్ఞాన యాత్ర ద్వార ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు.విద్యార్థులకు ఇటువంటి విజ్ఞాన, విహార యాత్రల వలన మానసిక ఆనందం తో పాటు ప్రాచీన సాంప్రదాయాలు,సంస్కృతుల పట్ల అవగాహన కలుగుతుందని బ్రిలియంట్ హైస్కూలు ప్రిన్సిపాల్ బి.కుల్లాయప్ప అన్నారు.ఈ విహార యాత్రలో బ్రిలియంట్ హైస్కూలు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీసస్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైనా ఎమ్మెల్యే ప్రత్తిపాటి




**చిలకలూరిపేట డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** జీసస్ ప్రేయర్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని రజక కాలనీ నందు గల మెస్సయ్య ప్రార్ధన మందిరం నందు కమిటీ వారు ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికి ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అనంతరం పుల్లారావు మాట్లాడుతూ యేసు చూపిన మార్గం అందరికి ఆదర్శనీయం అని, ప్రతి ఒక్కరు ప్రభువు బోధనలు అనుసరించాలని, అందరు ప్రేమ, త్యాగాలతో మెలగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు. తెలుగుదేశం పార్టీ ట్రేడ్ యూనియన్ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, పిల్లి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## వై పాలెం పాఠశాలలో నో బ్యాగ్ డే

ఎం ఈ ఓ, ఆంజనేయులు.



**యర్రగొండపాలెం డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఎం పి పి ఎస్ వై పాలెం స్కూల్ లో నో బ్యాగ్ డే కార్యక్రమం నిర్వహించినట్లు మండలం విద్యాశాఖఅదికారి పి ఆంజనేయులు తెలిపారు.శనివారం నాడు ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బ్యాగ్ భారాన్ని తగ్గించుటకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలకు వచ్చిన స్పోర్ట్స్,ఎఫ్ ఎల్ ఎన్ ఆకర్షణీయ మెటీరియల్ తో విద్యార్థులకు కొత్త పద్ధతులలో భోధిస్తున్నట్లు అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన పిల్లలకు బ్యాగ్ బరువు తగ్గించడం తో పాటు కొత్త ఆలోచనలు రేకెత్తించవచ్చని, విద్యార్థులు బడికి రావడానికి ఇష్టపడతారని,తద్వారా డ్రాప్ అవుట్ తగ్గించవచ్చని అన్నారు.,హార్స్ రైడింగ్,ఊగుడు యంత్రం, కలర్ ఫుల్ రౌండ్ టేబుల్స్ పై పిల్లలు కూర్చొని ఆనందించారు. అంతకుముందు స్థానిక యర్రగొండపాలెం మండలం లో గల భవిత కేంద్రం నుండి అయ్యి అర్ పి గా విధులు నిర్వహిస్తున్న ఎస్ చెన్న కేశవలు తో కలిసి అబ్దుల్ అనాస్ ఇంటికి వెళ్లి ప్రత్యేక విద్యార్థులకు ఇంటి వద్దనే అందిస్తున్న హోమ్ బేస్డ్ విధానాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమం చెన్నకేశవులు చేస్తున్న సేవలకు ఎంఈఓ ప్రత్యేకంగా అభినందించి తగు సూచనలు అందించారు.. అలాగే ప్రతి మంగళవారం భవిత కేంద్రం లో జరిగే జరిగే ఫిజియోథెరఫీ సేవలను, అలాగే ప్రత్యేక విద్యార్థులకు ప్రభుత్వం నుండే పొందే అలవెన్సుల గురించి అనాస్ తల్లి తండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ జె.వెంకటేశ్వర్లు, తిరుపతి నాయక్,శ్రీనివాసులు హెబ్సి రాణి,మేరీ కుమారి పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**పెరవలి, డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గ పర్యటన సందర్భంగా పెరవలిలో జరిగే బహిరంగ సభ లో పాల్గొనడానికి విచ్చేసిన ఆయనకు హెలి ప్యాట్ వద్దకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికినజగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ అనంతరం వేదిక వద్ద సాలువాతో ఘనంగా సత్కరించి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ రహదారులు బీటీ రోడ్లుగా నిర్మించుకోవడం, గ్రామాల్లో మిగిలి ఉన్న సిమెంట్ రోడ్లు పూర్తి చేసుకోవడం అతిముఖ్యంగా గ్రామాల్లో ఉన్న చెరువుల నుండి మైక్రో ఫిల్టర్ ద్వారా శుద్ధి చేసిన మంచినీరు ప్రతి ఇంటికి అందించే వాటర్ గిడ్ పథకాన్ని కూడా నియోజవర్గం అమలు చేసే విధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిధులు సమకూర్చాలని పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ పి రాజశేఖర్, తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి
ఆదివారం 21-12-2025

## యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే మనబడి అన్న ప్రాసన కార్యక్రమం





**యాదగిరిగుట్ట డిసెంబర్ 20. (ఆకండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ క్షేత్రంలో శనివారం నాడు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరపు కృష్ణారావు మనవడు దృవం అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరం కృష్ణారావు కూతురు శ్రీలత అల్లుడు విదిత్ రావు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాన ఆలయంలోని ఆలయ ముఖ మండపంలో ఆలయ అర్చకులు మంత్రోచ్చారణలు చేయగా ఉన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి ప్రసాదం మొదటగా ఎమ్మెల్యే మనువడు అన్నప్రాసన జరిగింది. అర్చకులు ధ్రువను ఆశీర్వదించారు. ముందుగా ఎమ్మెల్యే మాధవర కృష్ణారావుతో పాటు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు స్వామివారిని దర్శనం చేసుకోగా అష్టోత్తర సువర్ణ పుష్పార్చన పూజలు నిర్వహించారు. అనంతరం వేద ఆశీర్వచనం మండపంలో అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారి రాజన్ బాబు వారికి స్వామి వారికి లడ్డు ప్రసాదాలను అందజేశారు.....

## తెలంగాణ గణితపురం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత పరీక్ష



**ఆలేరు డిసెంబర్ 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో శనివారం నాడు తెలంగాణ గణితపురం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్షలను సభ్యులు నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన పరీక్షకు మండలంలోని అన్ని పాఠశాలల పదవ తరగతి విద్యార్థులు హాజరయ్యారు. పాఠశాల సాయి పరీక్షలో ముగ్గురు విజేతలు ఈ పరీక్ష రాయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. మొదటి స్థానంలో సారాజిపేట విద్యార్థిని రేష్మ, ద్వితీయ స్థానంలో ఆలేరుకు చెందిన మనోజ్ కుమార్, తృతీయ స్థానంలో ఆలేరు కు చెందిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సృజన, కులను పాకకు చెందిన పి సంజీవ, ఆలేరు మైనార్టీ గురుకుల పాఠశాలకు చెందిన ఎండి సన, సానియా లో ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు సంధ్య, అధ్యక్షులు జ్యోతుల పరమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రీష్మారెడ్డి, గణిత ఉపాధ్యాయులు శ్వేత బిందు, తదితరులు పాల్గొనగా మండల విద్యాశాఖ అధికారి లక్ష్మి, ఆలేరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, తెలంగాణ గంటపురం వ్యవస్థాపకులు పసుపులేటి నరేంద్ర స్వామి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రతిభ చాటిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు....

## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సమిష్టిగా ముందుకు సాగుదాం

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు పిలుపు....



**భువనగిరి డిసెంబర్ 20. (అఖండభూమి న్యూస్):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగుదామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పిలుపునిచ్చారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో ఆయన అన్ని శాఖల అధికారులతో కలిసి మంత్రి పొన్న ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ రవాణా శాఖ కమిషనర్ ఇల్లంబర్తి తో కలిసి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ భాగంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల విజయవంతం కోసం పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి, సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

## అన్నం పరబ్రహ్మ స్వరూపం



**కొత్తగూడెం, డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ చిల్డ్రన్స్ పార్క్ వద్ద అన్నపూర్ణ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని,అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. గత 2 సంవత్సరాలనుండి ప్రతి అమావాస్య, పౌర్ణమి రోజు నాడు అన్నపూర్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు..ఈ కార్యక్రమంలో తాటిపల్లి.శంకర్ బాబు, కొదుమూరి శ్రీనివాస్, కంభంపాటి రమేష్, గునపాటి.ఆనంద్, జీవీ, సంకా. శ్రీనివాసరావు, అయిత.ప్రకాశ్, శ్రీనివాస్,అత్తులూరి. ఉమ,వీరభద్రం,దారా. రమేష్,సత్యనారాయణ,సాంబశివరావు, కనకేశ్వరావు,రోజా,రాము,ఆనంద్,సాగర్,మహేష్, హరి,సురేష్,శ్రీనివాస్, నాగేశ్వరావు మరియు పురప్రముఖులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రజాక్షేత్రంలో నిలవాలి

### ప్రభుత్వ విప్ బీర్ల పిలుపు...




**ఆలేరు డిసెంబర్ 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచులు , ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య నాయకత్వంలో విజయం సాధించిన అభ్యర్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విజయం సాధించిన అభ్యర్థులతో పాటు పలు గ్రామాలలో ఓటమిపాలైన అభ్యర్థులను ఆయన స్వయంగా వారి నివాసాలకు వెళ్లి, ధైర్యం ఇస్తూ, గ్రామల అభివృద్ధిలో ముందుండి పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు ఎలా ఓడిపోయారో ఎక్కడ లోపం ఉందో ఓటమిపాలైన అభ్యర్థులతో పాటు పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఓడిపోవడం అంటే గెలుపుగా భవిస్తూ గ్రామ అభివృద్ధి విషయంలో ప్రథమ స్థానం ఓడిపోయిన అభ్యర్థి చేతుల మీదుగా పథకాలు,అభివృద్ధి పనులు చేస్తామని ధైర్యం చెప్పారు. శనివారం నాడు గుండాల మండలంలోని ఆనంతారం, సుద్దాల, వెల్మజాల, పాచిల్ల, తుర్కలాశపురం, పెద్దపాడిశాల, మసాన్ పల్లి గ్రామలలో ఆయన పర్యటించి, ఓడిపోయిన సర్పంచులకు ధైర్యం నింపి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## 202 సర్వేనెంబర్ హద్దులకై ఉద్యమం చేస్తా

-అధికారులు భూమిని స్వాధీనం చేసుకునే వరకు వదిలిపెట్ట..

-ప్రభుత్వ అధికారుల కళ్ళు తెరిపిస్తా..

-ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మైలారం బాలు..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కోటార్మూర్ లోని 202 సర్వే నెంబర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారి తీగేల నరసారెడ్డి ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుని కమర్షియల్ డూప్లెక్స్ ఇండ్లు నిర్మాణం చేసి వ్యాపారం చేస్తున్నాడని, కబ్జా అయిన ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మైలారం బాలు శనివారం తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అధికారులు సర్వే చేసి ప్రభుత్వ భూమి కి హద్దులు నిర్ణయించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ప్రభుత్వ భూమిలో నిర్మాణమైన మడిగెలను సొంతం చేసుకొని అర్హులైన పేదలకు ఇస్తామన్నారు. అధికారులు చర్యలు చేపట్టే వరకు వదిలే లేదన్నారు. ప్రభుత్వ భూమి సర్వే చేసి, హద్దులకై ఉద్యమం చేస్తానని తెలిపారు. చర్యలు చేపట్టకపోతే ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేస్తున్న మడిగెల వద్ద టెంటు వేసి ధర్నా చేస్తానని హెచ్చరించారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పును ఉపసంహరించుకోవాలి

40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని

మోడీ ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకించండి....

విద్యుత్తు సంస్కరణ, విత్తన బిల్లును వ్యతిరేకిస్తూ,

ఆలేరులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం....



**ఆలేరు డిసెంబర్ 20.(అఖండభూమి న్యూస్):** గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం ద్వారా రైతు, కూలీలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడానికి తప్పుపడుతూ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి నిజంగా ఉపాధి హామీ కూలీల పట్ల ప్రేమ ఉంటే వారికి పెరుగుతున్నదలకు అనుకూలంగా రోజుకు 600 రూపాయలను కొలతలతో సంబంధం లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పేరును మార్చడాన్ని ఉపసంహరించుకొని, విత్తన, విద్యుత్ సంస్కరణల బిల్లులను తక్షణమే రద్దు చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకంలో 1025 రోజులు పెంచుతున్నామని పేరుతో అనేక కొర్రీలు పెట్టి కూలీలను ఉపాధి హామీ పని నుండి దూరం చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో రైతులకు పుస్తకరమైన విద్యుత్తు సంస్కరణను తీసుకువచ్చి, బావి మోటార్లకు మీటర్లను బిగించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారని చెప్పారు. నూతన విత్తన చట్టాన్ని తీసుకువచ్చి, రైతాంగానికి తీరని నష్టం చేసేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేశారని అనుమానం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన సవరణలను వెంటనే రద్దుచేసి, ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా, బయోమెట్రిక్ తో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. నూతన విద్యుత్, విత్తన బిల్లులను ఉపసంహరించుకోవాలని సూచించారు. లేకుంటే ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టి జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్, నాయకులు మామిడాల బాల మల్లేష్, గడ్డం మంకయ్య, తమ్మడి అంజయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, చీరబోయిన కొమురయ్య, కడకంచి రమేష్, ఇక్కిరి ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు





**పాల్వంచ, డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలంలోని దివ్యాంగుల పాఠశాలలో శాంతి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పాల్వంచ మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,ఇతర చర్చి పాస్టర్లు మరియు బి అండ్ జి హ్యూమన్ రైట్స్ అండ్ కరప్షన్ అసోసియేషన్ జాతీయ రాష్ట్ర జిల్లాస్థాయి సభ్యులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు యేసుక్రీస్తు జన్మించిన విధానాన్ని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ క్రిషో సాగర్ ఏసుప్రభు పుట్టుక గురించి వ్యాఖ్యానిస్తుండగా డ్రామా రూపంలో ప్రదర్శించి వేడుకలకు హాజరైన వారిని ఎంతగానో అలరించారు.వేడుకల్లో హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ రాష్ట్ర లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ మరియు హైకోర్టు న్యాయవాది బాదావత్ వీరన్న మాట్లాడుతూ... దివ్యాంగులు ఎప్పుడు కూడా ఆత్మ న్యూనత భావంతో ఉండకూడదని, అంగవైకల్యంతో జన్మించటం మనంజన్మించటం మన పాపం కాదని,దేవుడే ఈ లోపం నుండి కాపాడతాడని, ధైర్యంతో జయించాలని దివ్యాంగులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే హ్యూమన్ రైట్స్ తరపున సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఏసుక్రీస్తు గురించి కొన్ని బోధనలు చేస్తూ సర్వమానావళి పాప విమోచనార్థం మానవ రూపంలో జన్మించి రక్తం చిందించి పాప విమోచన చేశారని,ప్రతి ఒక్కరు ప్రభు మార్గంలో నడుస్తూ ఇతరుల పట్ల ప్రేమ,దయ,జాలి కలిగి ఉండాలని, ఆపదలో ఉన్న ఒక్కరకైనా సహాయం చేస్తే అది దేవుని పూజించెనంటేనట్లే అని బోధించడంతోపాటు అందరికీ సెమీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రావులపల్లి తిరుపతియ్య, రాజ్యలక్ష్మి, బొల్లు ప్రశాంతి, మడకం సమ్మక్క, హ్యూమన్ రైట్స్ దివ్యాంగుల స్టేట్ ప్రెసిడెంట్ మిట్టపల్లి నరేందర్,పూస శ్రీను, వివిధ సంఘాల చర్చి పాస్టర్స్, పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు, మండలంలోని వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## 18వ శీతాకాల సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుండి మొదటి స్థానంలో నిలిచిన ఎంపీ చామలను కలిసిన అతహార్



**భువనగిరి డిసెంబర్ 20. (అఖండభూమి న్యూస్):** శీతాకాల పార్లమెంటు 18వ సమావేశాల పనితీరు నివేదికలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం భువనగిరికే గర్వకారణం అని జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అతహర్ అన్నారు. శనివారం నాడు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పి ఆర్ పి ఎస్ లెజిస్లేటివ్ రిసార్చ్ సంస్థ విడుదల చేసిన నివేదికలో 18వ లోక్సభ శీతాకాల సమావేశాల పనితీరులో చామల కిరణ్ కుమార్ రెడ్డి ముందంజలో ఉండడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఈ నివేదిక ప్రకారం పార్లమెంటు శీతాకాల సమావేశాలలో తెలంగాణ రాష్ట్రం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం ద్వారా గుర్తింపు పొందారని చెప్పారు. చర్చల్లో చురుకుగా పాల్గొనడం, ప్రజా సమస్యలను స్పష్టంగా సభ దృష్టికి తీసుకువెళ్లడం, తెలంగాణ రాష్ట్రం, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ప్రయోజనాల కోసం గట్టిగా నిలబడడం ద్వారా ఆయన తన ప్రతిభను నిరూపించుకున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన లోక్సభ, రాజ్యసభ సభ్యులు ఈ సమావేశాల్లో సగటున 88% హాజరుతో జాతీయ సగటును మించి పాల్గొన్నారని అన్నారు. ఆ క్రమంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంటులో చూపిన నిబద్ధత, నాయకత్వ లక్షణాలు ప్రత్యేకంగా నిలిచాయని చెప్పారు. ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహన, పార్లమెంటు విధానాలపై పట్టు, ప్రజల తరఫున ధైర్యంగా మాట్లాడే స్వభావమే ఆయనను ఈ స్థాయికి తీసుకొచ్చిందని తెలిపారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను దేశ పార్లమెంటులో ప్రతిధ్వనింపజేస్తూ, తెలంగాణ గౌరవాన్ని పెంచుతున్న నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అని కొనియాడారు. ఇది వ్యక్తిగత విజయం మాత్రమే కాదని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ప్రజలకు గర్వకారణంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి గౌరవప్రదమైన గుర్తింపు అని చాటి చెప్పిన ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి ప్రజా సమస్యలపై మరింత చర్చకు దిగి, భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆకాంక్షించారు....

## జి రాంజీ బిల్లు ను తక్షణమే ఉపసంహరించుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్...



**భువనగిరి డిసెంబర్ 20. (అఖండభూమి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం రద్దుచేసి, నూతనంగా తీసుకువస్తున్న జి రామ్ జి మరణ శాపంగా మారుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ, టిపిసిసి కార్యదర్శి తంగళ్ళపల్లి రవికుమార్, పి ఎం సి రాష్ట్ర కార్యదర్శి సురుపంగా శివలింగం, డి.ఎస్.పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య లు అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగింపు కోసం, మోడీ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జీ రాంజీ బిల్లును రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. జి రాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలని కోరారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ 2005 చట్టాన్ని రద్దుచేసి కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారధ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత భారత్, గ్యారంటీ ఫర్ రోజుగా అండ్ అజీవిత మిషన్, జి రామ్ జి బిల్లును తీసుకువచ్చి గ్రామీణ భారతానికి మరణ శాసనం రాశారని ఆరోపించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. జి రాంజీ 2025 బిల్లును వెంటనే రద్దు చేసి, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వారందరికీ పని భద్రత కల్పించాలని కోరారు. గ్రామీణ పేదల అభ్యున్నతి, ఉపాధికి ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేదలకు ఎంతో ఉపయోగపడిందని అన్నారు. గ్రామీణ సంక్షోభ సమయాలలో కూడా ఉపాధి హామీ పథకం కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా 30 కోట్ల మందికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టి, బలహీన వర్గాలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నీరుగా అర్చడం తగదని ఆరోపించారు. కొత్త చట్టంలో పనికి హామీ లేదని, చెల్లింపులకు బాధ్యత కూడా లేదని, ఈ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం తమ ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరించడానికి అవకాశం ఉందని వివరించారు. నూతన చట్టం అమలు అయితే ఉపాధి హామీ లో ఉన్న పథకాలు, నిబంధనలు, మార్గదర్శకాలు అన్ని రద్దవుతాయని అనుమానం వ్యక్తం చేశారు. నూతన చట్టం ప్రకారం అమలు చేసి పథకం కేంద్ర ప్రయోగిత పథకం తప్ప ఇది ప్రజలకు ఉపయోగపడదని అన్నారు. ఈ పథకం మొత్తం కేంద్రం చేతిలో ఉంటుందని చెప్పారు. ఏ రాష్ట్రానికి ఎంత నిధులు ఇవ్వాలి, ఇవ్వకూడదు అని నిర్ణయం చేసుకునే అధికారం సైతం కేంద్రం చేతులనే ఉంటుందని తెలిపారు. 90% బాధ్యత కేంద్ర ప్రభుత్వం లో ఉంటే, ప్రస్తుత చట్టంలో నువ్వు మాత్రం 60 శాతానికి కుదించారని ఆరోపించారు. కూలీల ప్రాధాన్యత తగ్గించి యంత్రాలకు, మెటీరియల్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ, కొత్త జీవోలు తెచ్చి, కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాని మోడీకి ఈ పథకం ఉండడం ఇష్టం లేదని అన్నారు. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పథకాన్ని గాంధీని చంపిన గాడ్సే వారసులు అయినా ఆర్ఎస్ఎస్ మనువాద భావాజాలంతో మహాత్మా గాంధీజీ పేరుతో ఉన్న చట్టాన్ని రద్దు చేయడం అత్యంత అమానుషం అని అన్నారు. 2005 ఉపాధి చట్టానికి ఇప్పటి చట్టానికి తేడా చూస్తే మోడీ రాజకీయ ఎజెండా ఏమిటో అర్థం అవుతుందని చెప్పారు. ఇది గ్రామీణ భారతాన్ని ఆకలితో చంపే కుట్రగా అగుపిస్తుందని అన్నారు. గ్రామీణ ఉపాధి పని దినాలను ఉపాధి హామీ చట్టం ద్వారా కొంతమేరకైనా గ్రామీణ ప్రాంతాలలో పని దొరికేదని గుర్తు చేశారు. వ్యవసాయ పనుల వేతనాలపై సానుకూల ప్రభావం కలిగించిందని అన్నారు. కూలి రేట్లు పెంచుకోవడానికి ఉపాధి హామీ పథకం ద్వారా శక్తి వచ్చిందని చెప్పారు. జి రాంజీ చట్టంలో అనేక లోపాలతో గ్రామీణ పేదల ఉపాధిని తగ్గించడం, చట్టాన్ని ఎత్తివేయడం, పని లేకుండా చేయడం, రాష్ట్రాల హక్కులను భరించడం లాంటిది చూస్తుంటే గ్రామీణ పేదలకు ఉపాధి లేకుండా చేయాలనే ప్రధాన ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం చూస్తున్నదని ఆరోపించారు. కార్పొరేట్ శక్తులు తప్ప పేదలు, కార్మికులు, అసంఘటిత కార్మికులు, రైతాంగం అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేయడానికి అన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట పరిరక్షణ కోసం, జి రామ్ జి బిల్లు రద్దు కోసం ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు పల్లెర్ల వెంకటేష్, టెక్నికల్ అసిస్టెంట్ సంఘం జిల్లా అధ్యక్షులు కొండమడుగు రమేష్, ఎస్సీ, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు కాశపాక మహేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ,చీమలకొండూరు సర్పంచ్ పల్లెర్ల అంజయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిలివేరు ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, బొల్లేపల్లి కిషన్, రాంబాబు, రాజన్ బాబు,తదితరులు పాల్గొన్నారు....

## నూతన గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను అభినందించిన క్యామ...




**ఆలేరు డిసెంబర్ 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గలలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిననూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను శనివారం నాడు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖాముఖి జరిగిన పోటీలలో ప్రజల మద్దతు పొంది, విజయం సాధించడం అభినందనీయమని అన్నారు. ప్రజల ఆశలను వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే బిల్లును ఉపసంహరించుకోవాలి

జి రామ్ జి ఉపాధి బిల్లును రద్దు చేయాలి.

సిపిఎం ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం...



**సూర్యాపేట, డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలో అధికారంలో వున్న బిజేపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినజి రామ్ జి బిల్లు వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రమైన నష్టం కలిగిస్తుందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ బిల్లునుఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ లో పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఉపాధి హామీ కొత్త బిల్లును వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అంగ బలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి ఆ స్థానంలో జి రాంజీ ఉపాధి బిల్లును తీసుకురావడం జరిగిందని,ఇది దేశంలోని వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు తీవ్ర నష్టమని అన్నారు. ఉపాధి హామీ పథకానికి ఉన్నమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి గాంధీ పేరు మార్చి జి రాంజీ పేరు పెట్టడం సమంజసం కాదన్నారు. ప్రతి కుటుంబానికి100 రోజుల పని నుండి 125 రోజులు పెంచుతున్నామని ఎన్ డి ఏ ప్రభుత్వం పార్లమెంటులో వాదించడం దుర్మార్గమని అన్నారు. కోట్లాదిమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు, ఇతర పేదలకు భరోసాగా ఉన్న 100 రోజులు పని కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని ఆలోచన బిజెపి ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చిందని ఈ ఆలోచన తుది రూపం జి రామ్ జి బిల్లు అన్నారు.జి రామ్ జి బిల్లు ద్వారా గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాస్త పథకం రూపంలోకి మార్పు చేశారని ఆయన విమర్శించారు. రానున్న కాలంలో గ్రామీణ పేదలు పనిని హక్కుగా పొందే అవకాశం ఉండదని అన్నారు. జి రాంజీ ఉపాధి బిల్లులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని పేర్కొనటం ఉపాధి చట్టాన్ని నీరుగార్చుటమే అన్నారు. దీనివల్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీదనే ఈ పథకం అమలు కావడానికి అవకాశం ఉందని విమర్శించారు. పని ప్రదేశాలలో యంత్రాల వినియోగం పై ఉన్న నిషేధాన్ని కూడా ఈ బిల్లులో ఎత్తివేశారని, ఇది కాంట్రాక్టర్లకు అనుకూలమైన నిర్ణయం అని అన్నారు. 2004 లో సిపిఎం వామపక్ష పార్టీల మద్దతుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంపై వత్తిడి చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సిపిఎం, వామపక్ష పార్టీలు తీసుకువచ్చాయని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా ఇచ్చి చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాదిమంది పేదలకు నష్టం వాటిల్లనున్నదని అన్నారు. తక్షణమే జీ రామ్ జీ బిల్లును ఉపసంహరించుకొని పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్, పులుసు సత్యం, వీరబోయిన రవి, మేకన బోయిన శేఖర్, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, నాయకులు మే రెడ్డి కృష్ణారెడ్డి, మేకన బోయిన సైదమ్మ, దేవరకొండ యాదగిరి, ఎలుక సోమన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సీనియర్,జూనియర్ విద్యార్థులు పరస్పరం సహృద్భావంతో మెలగాలి

బిబిడా. రవీందర్ రెడ్డి, చీఫ్ వార్డెన్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో శనివారం జరిగినటువంటి ఇండక్షన్ అంటీ ర్యాగింగ్ ప్రోగ్రాంలో తెలంగాణ యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థి జీవితం చాలా అమూల్యమైనదని దానిని సక్రమమైన మార్గంలో ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థుల మధ్య మరియు విద్యార్థి ఉపాధ్యాయుల మధ్య సమన్వయ సంబంధాలు కొనసాగాలని అప్పుడు మాత్రమే ఏ సమస్యలు లేకుండా యూనివర్సిటీ అభివృద్ధి , విద్యార్థుల విజయాలు సాధ్యం అవుతాయని తెలిపారు. చదువుతోపాటు సంస్కారం కూడా అలవర్చుకుంటేనే జీవితం సక్రమ మార్గంలో నడుస్తుందని తెలిపారు. విద్యార్థి దశలో జీవితంలో ఎప్పుడైనా జయాపజయాలను సమానంగా ఆస్వాదించాలని అప్పుడే జీవితంలో అడుగు ముందుకు వేయగలమని తెలిపారు. విద్యార్థులుగా అందరూ కలిసి ఉండాలని ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ ముందుకు పోవాలి అన్నారు. సంబంధం లేని విషయాలలో తలదూర్చడం వల్ల జీవితంలో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ అంజయ్య, డాక్టర్ హరిత మరియు హాస్టల్ వార్డెన్ డాక్టర్ సునీత,%ఖుజూతీశీ% డా.సరిత పిట్ల, డా.రమాదేవి మిగతా అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తుల సెటిల్‌మెంట్ కోసం ప్రత్యేక ప్రచారం






"మీ డబ్బు %-% మీ హక్కు"

ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ

జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** క్లియిం చేయని ఆర్థిక ఆస్తులు సెటిల్మెంట్ కోసం ఈ ప్రచారంలో భాగంగా శనివారం కలెక్టరేట్ కాంప్లెక్స్‌లోని సమావేశం మందిరం లో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ప్రత్యేక అవగాహన , సేవల శిబిరం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తుల పరిష్కారం కోసం 01.10.2025 నుండి 31.12.2025 వరకు జాతీయ స్థాయి ప్రచారం నిర్వహించబడుతోందనీ "మీ డబ్బు %-% మీ హక్కు" అనే నినాదంతో జరుగుతున్న ఈ ప్రచారం ద్వారా, పౌరులు తమకు చెందవలసిన అన్ క్లెయిమ్ చేయని బ్యాంక్ డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, బీమా రాబడులు మొదలైన ఆర్థిక ఆస్తులను తిరిగి క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించబడుతుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్‌క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులపై హక్కు కలిగిన వారు అవసరమైన పత్రాలతో సంబంధిత బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలను సంప్రదించి తమ నిధులను తిరిగి క్లెయిమ్ చేసుకోవాలని సూచించారు. అలాగే, ఆర్.బి.ఐ ఆధ్వర్యంలోని యూ డి జి ఏ ఎం పోర్టల్ ను వినియోగించి అన్‌క్లెయిమ్ డిపాజిట్ల వివరాలను తెలుసుకొని సులభంగా సెటిల్‌మెంట్ పొందవచ్చని తెలిపారు. ప్రత్యేక ప్రచారాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో %వా%. ప్రవీణ్ కుమార్, డి డి ఎం నాబార్డ్ అనుపమ, జిఎం%-% ఎన్డీసీసీ బ్యాంక్, మనీష్ సైనీ, డి ఎం కెనరా బ్యాంక్, జె. చంద్రశేఖర్, ఎల్ డి ఎం %-% కామారెడ్డి, అలాగే ఎస్బిఐ, ఎస్ ఎల్ బి సి తెలంగాణ తరఫున డి ఎం వరప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. శిబిరంలో నాబార్డు, ఎస్ఎల్‌బీసీ, ఎల్ఐసీ, వివిధ బ్యాంకుల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. పాల్గొన్న సంస్థలు తమ స్టాళ్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు ప్రత్యక్ష సేవలు అందించాయి. ఈ సందర్భంగా నిజమైన హక్కుదారులకు సెటిల్‌మెంట్ లెటర్లు కూడా జారీ చేయబడ్డాయి.

# ఎరువుల క్రయవిక్రయాలలో పారదర్శకత పాటించేందుకే పట్టి లేజర్ యాప్....





**ఆలేరు డిసెంబర్ 20. (అఖండభూమి న్యూస్):** ఎరువుల క్రయవిక్రయాలలో పారదర్శకత పాటించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన పట్టి లేజర్ యాప్ రూపొందించిందని తాసిల్దార్ ఆంజనేయులు, ఎస్సై వినయ్, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు. శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ పరిపాలన అధికారులకు, ఏ ఈ ఓ లకు ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసం, యూరియా కంపెనీలో గత పంట కాలంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన ఫర్టిలైజర్ 50 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 22 నుండి ఫర్టిలైజర్ యాప్ అందుబాటులోకి రానుందని అన్నారు. 22 నుండి యూరియా అమ్మకాలు పూర్తిగా యాప్ ద్వారానే జరుగుతాయని తెలిపారు. ఈ యాప్ ను రైతులు వినియోగించుకునే విధానంపై అవగాహన కల్పించారు. మండలంలో 10 ఎరువుల విక్రయ కేంద్రాలకు వాలంటరీగా వ్యవసాయ విస్తరణ అధికారులను, గ్రామ పరిపాలన అధికారులను, పంచాయతీ కార్యదర్శులను నియమించినట్లు తెలిపారు. వాల్ ఇంటర్ లందరూ షాప్ వద్దకు వచ్చే రైతులకు ఈ యాప్ను వినియోగించుకునే విధానం పై వివరించి, రైతులకు యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

# ఇక తెలంగాణలో పిఎసిఎస్ చైర్మన్ లు , డైరెక్టర్ ల పాలకవర్గాలు రద్దు..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఇక తెలంగాణ రాష్ట్రంలో పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్ల పదవీకాలం ఫిబ్రవరిలో ముగియడంతో పాలకవర్గాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి పి ఏ సి ఎస్ చైర్మన్ ల, డైరెక్టర్ రా పదవీకాలం రద్దు చేసింది. వీరి పదవి కాలం ఆగస్టు 14 తేదీతో ముగిసినట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. పి ఏ సి ఎస్ పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో డిసెంబర్ 19 కే తెలంగాణ రాష్ట్రంలోని 9 జిల్లాలలో డీసీసీబీలను తొలగించి ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం 2020 ఫిబ్రవరి 13న జరిగిన ఎన్నికల్లో ద్వారా ఏర్పడిన ఈ పాలకవర్గాలు పదవి కాలం ఈ సంవత్సరం ఫిబ్రవరిలోనే ముగిసింది. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సత్తా చాటడంతో కాంగ్రెస్ పార్టీ జోస్ లో ఉంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇదే తరహాలో స్థానిక సంస్థలతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో మెజార్టీ సీట్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడానికి క్యాబినెట్లో చర్చించి ఎన్నికలు నిర్వహించి మెజార్టీ సీట్లను కైవసం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుంది. జనవరిలో మున్సిపల్ ఎన్నికల తో పాటు జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

# బిజెపిలోకి చేరునున్న సినీ నటి ఆమని!..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఒకప్పుడు వెండితెరపై స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన నటి ఆమని నేడు రాజకీయ రంగంలోకి అడుగుపెట్టనున్నారు. సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన ఆమె ఇవాళ భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరనున్నారు. బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఆమెకు కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించనున్నారు. ఆమని కొన్నాళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం మళ్లీ సినిమాలు, టీవీ సీరియల్స్‌లో నటిస్తున్నారు. ఇటీవల సీనియర్ నటి మీనా కూడా బీజేపీలో చేరతారని ప్రచారం జరిగినా, ఆమె అలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టమైంది.

# ఇక మొబైల్‌లో చూపించే రైల్వే టికెట్లు చెల్లవు...

రైల్వేశాఖ కీలక నిర్ణయం..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ప్రయాణికుల టికెట్లను తనిఖీ చేస్తున్న సమయంలో టికెట్ ఇన్స్పెక్టర్ కు టిక్కెట్ల పై అనుమానం వచ్చింది. తరువాత టిక్కెట్లను పరిశీలించినప్పుడు అన్ని టిక్కెట్లు ఏఐ (%ూ.×%.) ఉపయోగించి రూపొందించినట్లు వెల్లడైంది. ఈ సంఘటన తర్వాత రైళ్లలో రిజర్వ్ చేయని కంపార్ట్‌మెంట్లలో అత్యధిక మోసపూరిత టిక్కెట్స్ ను గమనించింది. రైల్వే పెరుగుతున్న డిజిటల్ మోసాన్ని అరికట్టే లక్ష్యంతో నిర్ణయాత్మక చర్యలో భాగంగా రిజర్వ్ చేయని టిక్కెట్లను ఎలా ధృవీకరించాలో గణనీయంగా మార్చే కొత్త నియమాన్ని భారత రైల్వే ప్రవేశపెట్టింది. ఇటీవలి అప్‌డేట్‌లో భాగంగా ప్రయాణికులు ఇకపై తమ ఫోన్‌లలో రిజర్వ్ చేయని టిక్కెట్లను చూపించడంపై మాత్రమే ఆధారపడకూడదని భారతీయ రైల్వేలు ఒక నియమాన్ని రూపొందించాయి. బదులుగా, టికెట్ భౌతిక ప్రింటౌట్ ఇప్పుడు తప్పనిసరి. టెక్నాలజీ దుర్వినియోగం ద్వారా దోపిడీకి గురవుతున్న లొసుగులను మూసివేయడం లక్ష్యం.

# నూతన సర్పంచులను సన్మానించిన శిక్షమయ్య



**ఆలేరు డిసెంబర్ 20.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని రామాజీపేట గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన దేవేందర్, బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి సర్పంచ్ గా విజయం సాధించిన బట్కూరి జ్యోతి బీరప్ప లను ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ హైదరాబాదులోని ఉప్పల్లో గల తన కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుకూలంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# జనరల్ సెక్రెటరీ పదవి నుండి ఎడారి శివ రామకృష్ణని తొలగించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెన్నం హనుమంతరావు

- గత కొద్ది రోజుల క్రితమే క్లబ్ నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా తొలగించడం జరిగింది

- అధ్యక్షుడు చెన్నం హనుమంతు...




**బూర్గంపాడు, డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** బూర్గంపాడు "ప్రెస్ క్లబ్ మీడియా సొసైటి" ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హనుమంతరావు క్లబ్ సభ్యులతో తీర్మానం చేసి ప్రెస్ క్లబ్ సెక్రెటరీ గా ఉన్న ఎడారి శివరామకృష్ణని గత కొద్ది రోజుల క్రితమే తొలగించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెన్నం హనుమంతరావు మాట్లాడుతూ...ప్రెస్ క్లబ్ యొక్క నియమ నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను,పని పట్ల అశ్రద్ధ,నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రెస్ క్లబ్ సభ్యుల తీర్మానంతో అతని తక్షణమే తొలగించడం జరిగిందని,అంతేకాకుండా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడునైన నాపై సోషల్ మీడియాలో అసత్య ప్రసారాలు చేశాడు.క్లబ్ కి సంబంధం లేని వ్యక్తులను రామకృష్ణ తీసుకువచ్చి తనే స్వయంగా అధ్యక్షుడునని ప్రకటించుకున్నాడు.ఇప్పటినుంచి ఆ వ్యక్తికి బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా సొసైటీకి ఎలాంటి సంబంధం లేదని కావున మండల ప్రజలు,రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు గమనించగలరు.ఎప్పటిలాగే మీ అందరి ప్రేమాభిమానాలు ఇలానే ఉండాలని కోరుకుంటున్న కోరుకుంటున్న బూర్గంపాడు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చెన్నం హనుమంతరావు.

# ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన సర్పంచ్ సంతోష్....



**తుర్కపల్లి డిసెంబర్ 20. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని జెతురాం తండా నూతన సర్పంచిగా ఇటీవల విజయం సాధించిన డాక్టర్ భూక్య సంతోష్ నాయక్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం డిసెంబర్ 22న నిర్వహించనున్నట్లు సంతోష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యను ఆహ్వానించినట్లు చెప్పారు. సానుకూలంగా స్పందించిన ఆయన తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సక్కుబాయి మోహన్ నాయక్, వార్డు సభ్యులు బుణావత్ బద్రు నాయక్, భూక్య బద్రి భాయ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లూనావత్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# పందికొక్కులు మెక్కుతున్న రేషన్ బియ్యానికి వేలం..

-152.60 క్వింటాళ్ల బియ్యానికి వేలం వేసిన తాసిల్దార్..

-7.60 క్వింటాళ్ల బియ్యం కి సర్కార్ పాట 16 కిలో.. వేలం లో 23,55 కిలో..

-145 క్వింటాళ్ల బియ్యానికి 16 కిలో వేలంలో 27.75 కిలో చొప్పున..

-మొత్తం ప్రభుత్వానికి వేలంలో వచ్చినవి నాలుగు 4,03,763 వేలు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందవలసిన రేషన్ బియ్యాన్ని పందికొక్కులు అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడిన రేషన్ బియ్యాన్ని తాసిల్దార్ సత్యనారాయణ శనివారం బహిరంగ వేలం నిర్వహించి ప్రభుత్వానికి 4,03.763 లాభాన్ని చేకూర్చారు. మొదట 7.60 క్వింటాళ్ల బియ్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ధర 16 రూపాయలు కాగా కాంట్రాక్టర్ 23.55 కు కిలో చొప్పున దక్కించుకోగా, రెండో విడత 145 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కాంట్రాక్టర్లు పోటీ పడడంతో ఏకంగా 27.75 కు కేజీ చొప్పున కాంట్రాక్టర్ దక్కించుకున్నాడు. రెండు విడతల్లో 152.60 క్వింటాళ్ల బియ్యాన్ని వేలంపాట నిర్వహించగా 4.03.763 రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చింది. బియ్యం కొనే కాంట్రాక్టర్లు పోటీ పెరగడంతో ధర పెరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని తాసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. ఈ వేలం పాటలో డిప్యూటీ తాసిల్దార్ సుజాత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రమోద్, ఎల్ ఎం ఎస్ పాయింట్ సీనియర్ అసిస్టెంట్ రమేష్ లు పాల్గొన్నారు.

# సర్పంచ్ మంగమ్మ వెంకటేష్ ను సన్మానించిన బిక్షమయ్య



**ఆలేరు డిసెంబర్ 20.(అఖండభూమి న్యూస్):** ది భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పెద్ద కందుకూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బిఆర్ఎస్ మద్దతుతో విజయం సాధించిన గుల్లపల్లి మంగమ్మ వెంకటేష్ ను శనివారం నాడు ఆయన నివాసంలో శాలువాలతో సన్మానించారు....

# 07, 08 రాజాపేట..... బహుమతులు పంపిణీ చేస్తున్న మండల విద్యాధికారి చందా రమేష్.

లక్ష్యం ఎప్పుడు ఉన్నతంగానే ఉండాలి: ఎంఈఓ చందా రమేష్



**రాజాపేట, డిసెంబర్ 20, (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో గణిత ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష శనివారం నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన వారిని జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ తమ లక్ష్యాన్ని ఎప్పుడూ కూడా ఉన్నతంగా నిర్దేశించుకోవాలని అందరి జీవితంలో గణితం ఒక భాగమని గణితంలో నైపుణ్యం సంపాదిస్తే మిగిలిన అన్ని విషయాల్లో కూడా ముందంజలో ఉంటారని విద్యార్థి యొక్క చురుకుదనానికి నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యల సాధన విషయంలో గణిత విద్యార్థి ఎప్పుడు ముందుంటారన్నారు. టాలెంట్ టెస్ట్ లో ప్రతి ఒక్కరు చక్కటి ప్రతిభ కనబరచారని వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత టాలెంట్ టెస్ట్ హాజరైన విద్యార్థి విద్యార్థులను ఉద్దేశించి రాజాపేట ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని వార్షిక పరీక్షల అతి దగ్గరగా ఉన్నందువల్ల సమయం వృధా చేయకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని తెలియజేశారు. ఈ టాలెంట్ టెస్ట్ లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు గణిత ఉపాధ్యాయులు అమరేందర్, కనకయ్య బహుమతులను స్పాన్సర్ చేసారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల గణిత ఫోరం అధ్యక్షులు రాంప్రసాద్, గణిత ఉపాధ్యాయులు ప్రభాకర్ , పరమేష్ ,గణేష్ సత్తిరెడ్డి కనకయ్య, రమేష్ , సునీత, అమృతం తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ, అమ్మ మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

ఎల్లమ్మ పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు....



**ఆలేరు డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయి గూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్స్ యూనియన్ (ఐఎఫ్టియు అనుబంధ) సీనియర్ నాయకులు వరిమడ్ల శ్రీను మాతృమూర్తి వరిమడ్ల ఎల్లమ్మ అలియాస్ అమ్మ డిసెంబర్ 19న అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్టియు నాయకులు హుటాహుటిన ఆమె నివాసానికి వెళ్లి, పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ నాయకులకు అందించిన సేవలను గుర్తు చేశారు. ఆమె మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి కొమ్మిడి గోపాల్ రెడ్డి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, గ్రామ ఉపసర్పంచ్ భయ్యా జ్ఞానేందర్, ఐఎఫ్టి జిల్లా నాయకులు కుర్రి మార్కండేయ, గోవిందు పరమేష్, దార యాదగిరి, తమ్మడి అంజయ్య, ఎల్లమ్మ కుమారులు శ్రీనివాస్, గణేష్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు....

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# దంత సమస్యలకు దంత్ కాంతి ఒక దివ్యౌషధం.. ఇంటర్నేషనల్ జర్నల్‌లో కీలక విషయాలు!




మీరు ఏ టూత్‌పేస్ట్ వాడతారు? ఇది మీకు ఏ రకమైన టూత్‌పేస్ట్ అవసరమో దానిపై ఆధారపడి ఉంటుంది. దంత్ కాంతి టూత్‌పేస్ట్‌పై జరిగిన పరిశోధనలో ఆయుర్వేద పద్ధతిలో దంతాలను ఆరోగ్యంగా ఉంచే అన్ని లక్షణాలు దీనికి ఉన్నాయని పేర్కొంది. పతంజలి పరిశోధనా సంస్థ చేసిన పరిశోధనలో ఈ టూత్‌పేస్ట్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. దంతాలను శుభ్రం చేసుకోవడం నుండి అనేక చిన్న సమస్యలను పరిష్కరించడం వరకు, మనం టూత్‌పేస్ట్‌ను ఉపయోగిస్తాం. ప్రస్తుతం మార్కెట్లో చాలా కంపెనీల టూత్‌పేస్టులు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యంగా ఉండాలంటే కొందరు దంతాల ఆరోగ్యానికి ఇది ఉత్తమమని పేర్కొంటున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా, పతంజలి దంత్ కాంతి టూత్‌పేస్ట్ ప్రజల ఎంపికగా ఉంది. ఆయుర్వేద లక్షణాల వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా, ఇప్పుడు చాలా మంది దీనిని ఉపయోగిస్తున్నారు. ఈ విషయంలో ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మల్టీ-డిస్‌ప్లే ఎడ్యుకేషన్ రీసెర్చ్‌లో ఒక అధ్యయనం కూడా ప్రచురించింది. ఇది దంత్ కాంతి ఇతర టూత్‌పేస్ట్‌ల కంటే మెరుగైనదని, ప్రజలలో దాని డిమాండ్ కూడా పెరుగుతోందని పేర్కొంది. మంచి దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పతంజలి దంత్ కాంతి ఉత్తమమైనది. ఇది అనేక చిన్న దంత సమస్యలను కూడా సులభంగా నయం చేస్తుంది. మీ దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మీరు దానిని ఉపయోగించాలి. దంతాలు మెరుస్తూ ఉండటం వల్ల దుర్వాసన, దంతాలలో క్రిమికీటకాలను నివారిస్తుంది. ఇది దంతాల బలహీనతకు, దంతాల పసుపు రంగుకు చికిత్స చేస్తుందని పేర్కొంది. ప్రత్యేకత ఏమిటంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఆయుర్వేద సూత్రాల ఆధారంగా తయారు చేయడం జరిగింది. ఇందులో ఆయుర్వేద మూలికలను ఉపయోగించారు. దంత్ కాంతితో పోటీ పడటానికి, బహుళజాతి కంపెనీలు కూడా ఆయుర్వేద టూత్‌పేస్ట్‌ను మార్కెట్లోకి విడుదల చేయాల్సి వచ్చింది. ఇతర టూత్‌పేస్టుల కంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఎక్కువగా అమ్ముడవుతోందని పరిశోధనలు చెబుతున్నాయి. అది అందుబాటులో లేని చాలా ప్రదేశాలలో, అక్కడ నివసించే ప్రజలు దానిని దూరం నుండి కొంటారు. దంత్ కాంతి అమ్మకాలు అనేక కోట్లు పెరిగాయని పరిశోధన పేర్కొంది. ఇతర టూత్‌పేస్ట్‌లతో పోలిస్తే ప్రజలు దంత్ కాంతిని ఉపయోగించడానికి ఇష్టపడతారు. దీనికి ప్రధాన కారణం ఇది పూర్తిగా ఆయుర్వేద, దేశీయమైనది. దాంత్ కాంతి టూత్‌పేస్ట్‌లో వేప, లవంగం, అకేసియా, పుదీనా వంటి సహజ పదార్థాలు చేర్చడం జరిగింది. ఇది దంతాల రక్షణకు, అందం రెండింటికీ ప్రభావవంతంగా ఉంటుంది. దంత్ కాంతి మంచి ప్రయోజనాల కారణంగా, దాని మార్కెట్ వాటా కూడా పెరుగుతోంది. ఇది 11% మార్కెట్ వాటాను కలిగి ఉంది. దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఇతర పెద్ద బ్రాండ్‌ల కంటే మెరుగ్గా రాణిస్తోంది. అందుకే దంత్ కాంతికి డిమాండ్ పెరుగుతోంది. 41% మంది వినియోగదారులు దంత్ కాంతిని దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఉపయోగిస్తున్నారు. 89% మంది వినియోగదారులు పతంజలి పట్ల బ్రాండ్ విధేయతను కలిగి ఉన్నారు. బ్యాక్టీరియాతో పోరాడటానికి, బలమైన దంతాలను పొందడానికి ఇతర కంపెనీల టూత్‌పేస్ట్ కంటే దంత్ కాంతి మంచిది. అందుకే ప్రజలు దీనిని ఉపయోగిస్తున్నారు. 32% కస్టమర్లు తమ స్వంత అభీష్టానుసారం కొనుగోలు చేస్తున్నారు. అయితే 26% కొనుగోలు నిర్ణయం తల్లిదండ్రులచే ప్రభావితమవుతుంది. దంత్ కాంతి దంతాలపై ఎలాంటి దుష్ప్రభావాలను కలిగించదు. ఈ కారణంగా, ప్రజలలో దీని డిమాండ్ నిరంతరం పెరుగుతోంది

# హొమ్‌లోన్ తీసుకుంటున్నారా? అప్లయ్ చేసే ముందు ఈ జాగ్రత్తలు పాటించడం మస్ట్..!







ఇల్లు కొనడం అనేది భారతదేశంలోని మధ్య తరగతి ప్రజలకు ఓ చిరకాల కోరిక. ఏళ్లుగా పొదుపు చేసుకున్న డబ్బుతో పాటు హొమ్ లోన్స్ తీసుకుని మరీ సొంతింటి కలను నెరవేర్చుకుంటూ ఉంటారు. అయితే హొమ్ లోన్స్ చెల్లింపు అనేది దీర్ఘకాలికంగా ఉంటుంది. కాబట్టి వడ్డీ విషయంలో ఒక్క శాతం తగ్గినా పెద్ద మొత్తంలో లాభం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో హొమ్ లోన్ తీసుకునే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? తెలుసుకుందాం. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హొమ్ లోన్ తీసుకునే ముందుకు సిబిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హొమ్ లోన్ తీసుకునే ముందుకు సిబిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు.

1 / 5

హొమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. హొమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

2 / 5

మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

3 / 5

మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది. మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది.

4 / 5

మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు. మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు.

# రాత్రికి రాత్రే దుకాణం సర్దేసిన దుబాయ్ కంపెనీ.. పెట్టుబడిదారులకు కుచ్చుటోపీ..!



ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో ప్రజలు పెట్టుబడి వైపు ఆసక్తి చూపుతున్నారు. కొంత మంది బ్రోకరేజ్ సంస్థల ద్వారా స్టాక్ మార్కెట్స్‌లో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఈ బ్రోకరేజ్ సంస్థలు వివిధ దేశాల నుంచి సేవలు అందిస్తూ ఉంటాయి. ఈ తరహా బ్రోకరేజ్ సంస్థ ఒకటి దుబాయ్‌లో దుకాణం ఎత్తేసింది. దీంతో పెట్టుబడిదారులు కోట్లాది రూపాయలు నష్టపోయారు. దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్న బ్రోకరేజ్ సంస్థ రాత్రికి రాత్రే దుకాణ సర్దేయడంతో పెట్టుబడిదారులు రోడ్డుపై పడ్డారు. దుబాయ్ బిజినెస్ బేలోని ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు క్యాపిటల్ గోల్డెన్ టవర్. ఈ టవర్‌లోని సూట్ 302 ఖాళీగా దర్శనమిస్తుంది. కొన్ని వారాల క్రితం ఈ సూట్ గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్లకు నిలయంగా ఉండేది. పెట్టుబడిదారులను నిండా ముంచుతూ ఇప్పుడూ ఆ సంస్థ మూసేసి నిర్వాహకులు పారిపోయారని పలు న్యూస్ ఐటమ్స్ ద్వారా కనిపిస్తుంది. గత నెల వరకు గల్ఫ్ ఫస్ట్ దుబాయ్ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లోని క్యాపిటల్ గోల్డెన్ టవర్లోని సూట్లు 302, 305 లలో దాదాపు 40 మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహించే వారు. పెట్టుబడిదారులను కోల్డ్-కాలింగ్ చేయడంతో ఫారెక్స్ పెట్టుబడులను ప్రోత్సహించడం కోసం ఉద్యోగులు పని చేశారు. దుబాయ్‌లో మూతపడిని ఈ సంస్థలో కొందరు భారతీయులు కూడా పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తుంది. మొహమ్మద్, ఫయాజ్ పోయల్ కేరళకు చెందిన ప్రవాసులు వీరు గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్యాంకర్స్ ద్వారా 75,000 డాలర్ల పెట్టుబడి పెట్టారు. అయితే కొన్ని రోజులుగా సంస్థ గురించి ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో వారు సంస్థ ఆఫీస్‌కు వెళ్లి చూసి షాక్ అయ్యారు. ముఖ్యంగా ఈ సంస్థలోని ఉద్యోగులు పెట్టుబడిదారులకు ఫోన్ చేసి తక్కువ ప్రారంభ పెట్టుబడితో పెద్ద స్థాయిలో లాభాలు వస్తాయని పేర్కొని పెట్టుబడులు పెట్టాలని కోరుతున్నారు. మొదట్లో భారీ స్థాయిలో లాభాలు రావడంతో పెట్టుబడికి ముందుకు వచ్చారు. అలాగే మొదట్లో పెట్టుబడిదారులకు నమ్మకం కలిగించేందుకు పెట్టుబడులపై వచ్చిన లాభాలు కూడా ఉపసంహరించుకునే అవకాశాన్నికూడా కల్పించింది. అయితే క్రమేపి పెట్టుబడులను ఉపసంహరించుకునేందుకు వీలు లేకుండా చేసి ప్రమాదకర ట్రేడ్స్‌లో పెట్టుబడి పెట్టేలా చేశారని వాపోతున్నారు. సిగ్మా-వన్ క్యాపిటల్ ద్వారా పెట్టుబడి పెట్టమని గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్స్ క్లయింట్లను ప్రోత్సహిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ బ్రోకరేజ్ సంస్థ ద్వారా జీవితకాల పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టిన వారు పెద్ద సంఖ్యలో నష్టపోయారని చెబుతున్నారు. ఈ కంపెనీలో దాదాపు 50,000 డాలర్లు కోల్పోయిన మొహమ్మద్ అనే మరో పెట్టుబడిదారుడు మాట్లాడుతూ గల్ఫ్ ఫస్ట్, సిగ్మా-వన్ పేర్లను పరస్పరం మార్చుకుని, ఒకే కంపెనీలాగా ఉపయోగించారని చెప్పాడు. ఈ ఘటపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే సిగ్మా-వన్ క్యాపిటల్కు డీఎఫ్ఎస్ఏ లేదా ఎస్‌సీఏ అధికారం లేదని నిర్ధారించారు. మొత్తం మీద ఈ దుబాయ్ కంపెనీ చాలా దేశాల్లోని పెట్టుబడిదారులు నిండా ముంచినట్లు తెలుస్తుంది.

# రైతులకు గుడ్‌న్యూస్.. పీఎం కిసాన్ డబ్బులు మళ్లీ అప్పుడే.. ఈ లిస్టులో మీ పేరుందా?



దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక చేయూతను అందించే కేంద్ర ప్రభుత్వ పథకం, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏటా రూ. 6,000 చొప్పున మూడు విడతలుగా (ఒక్కొక్కటి రూ. 2,000) నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారు. ఇప్పటికే 19 విడతలు విడుదల కాగా, ఇప్పుడు రైతులు 20వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 20వ విడత ఎప్పుడు విడుదల కానుంది? లబ్ధిదారులు తమ పేరును ఎలా తనిఖీ చేసుకోవాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. పీఎం కిసాన్ పథకం 2019 ఫిబ్రవరిలో ప్రారంభమై, దేశంలోని సన్నకారు, మధ్యతరహా రైతులకు ఆర్థికంగా మద్దతు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. ఈ పథకం ద్వారా మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల ఖాతాలకు నగదు బదిలీ జరుగుతుంది. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ. 2,000 చొప్పున, ఏడాదికి మొత్తం రూ. 6,000 రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి.

**20వ విడత ఎప్పుడు విడుదల అవుతుంది?**

పీఎం కిసాన్ పథకం కింద 19వ విడత నిధులు 2025 ఫిబ్రవరి 24న విడుదలయ్యాయి. ఈ పథకం ప్రకారం ప్రతి నాలుగు నెలలకోసారి నిధులు విడుదల అవుతాయి. ఈ లెక్కన, 20వ విడత నిధులు 2025 మే/జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ప్రభుత్వం అధికారికంగా తేదీని ప్రకటించాల్సి ఉంది. ఈసారి కూడా సుమారు 9.8 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది.

**లబ్ధిదారులు తప్పనిసరిగా చేయాల్సినవి:**

పీఎం కిసాన్ లబ్ధిదారులు అందరూ తప్పనిసరిగా తమ ఈ-కేవైసీని పూర్తి చేసుకోవాలి. ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ పీఎం కిసాన్ పోర్టల్‌లో అందుబాటులో ఉంది. లేదా సమీపంలోని (కామన్ సర్వీస్ సెంటర్) ద్వారా బయోమెట్రిక్ ఆధారిత ఈ-కేవైసీని పూర్తి చేసుకోవచ్చు. మీ బ్యాంకు ఖాతాకు ఆధార్ నంబర్ లింక్ అయి ఉందో లేదో తనిఖీ చేసుకోండి. మీ భూమి రికార్డులు సరిగ్గా ఉన్నాయో లేదో, అవి ధృవీకరించబడ్డాయో లేదో చూసుకోండి. ఈ ప్రక్రియలు పూర్తి చేయకపోతే మీకు 20వ విడత నిధులు రాకపోవచ్చు.

**మీ పేరును ఎలా తనిఖీ చేసుకోవాలి?**

మీ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవడానికి ఈ క్రింది దశలను అనుసరించండి:

ముందుగా, పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించండి.

హొమ్‌పేజీలో "ఫార్మర్స్ కార్నర్ విభాగానికి వెళ్లండి.

అక్కడ "బెనిఫిషియరీ లిస్ట్ లేదా "నో యువర్ స్టేటస్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి.

మీ రాష్ట్రం, జిల్లా, ఉప-జిల్లా, బ్లాక్ మరియు గ్రామాన్ని ఎంచుకోండి.

"గెట్ రిపోర్ట్ లేదా "గెట్ డేటా పై క్లిక్ చేయండి.

ఇప్పుడు మీ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవచ్చు. ఏదైనా సందేహాలుంటే, పీఎం కిసాన్ హెల్ప్‌లైన్ నంబర్లు 155261 లేదా 011-24300606 కు కాల్ చేయవచ్చు ఈమెయిల్ చేయవచ్చు.

# రిటైర్మెంట్ తర్వాత ప్రతి నెలా ఆదాయం.. వారికి ఆ పథకంతో వరం



ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమైన, తప్పనిసరి అయిన ఘట్టం. ఉద్యోగం చేసేటప్పుడు ప్రతి నెలా ఆదాయం పొందుతారు. విరమణ తర్వాత అది ఆగిపోతుంది. వయసు పైబడడంతో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఆదాయం తగ్గిపోవడంతో పాటు వైద్య ఖర్చులు పెరుగుతాయి. ఇలాంటి సమయంలో చక్కని ప్రణాళిక వేసుకుంటే విశ్రాంత జీవితాన్ని సంతోషంగా గడపొచ్చు. ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక స్థిరత్వం కోరుకునే సీనియర్ సిటిజన్లకు కేంద్రం ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్ సీఎస్ఎస్) అనే పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ఉపయోగాలు, ఇతర వివరాలు ఇలా ఉన్నాయి. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఇది ప్రభుత్వ మద్దతు కలిగిన ఫిక్స్ డ్ డిపాజిట్ పథకం. సీనియర్ సిటిజన్లకు హామీ ఇచ్చిన రాబడిని అందిస్తుంది. ఈ పథకంలో చేరడానికి 60 ఏళ్ల, అంతకంటే ఎక్కువ వయసున్నవారు అర్హులు. సూపర్ యాన్యుయేషన్, వీఆర్ఎస్, స్పెషల్ వీఆర్ఎస్ కింద పదవీ విరమణ చేస్తే 55 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు చేరవచ్చు. రిటైర్డ్ డిఫెన్స్ సర్వీసెస్ సిబ్బందికి 50 ఏళ్ల నుంచే అవకాశం కల్పించారు. వ్యక్తిగతంగా లేదా జీవిత భాగస్వామితో కలిసి ఎస్సీఎస్ఎస్ ఖాతాను తీసుకోవచ్చు. కనీసం రూ.1000, గరిష్టంగా రూ.30 లక్షల వరకూ డిపాజిట్ చేయవచ్చు. ఖాతా కాల పరిమితి ఐదేళ్లు ఉంటుంది. అవసరమైతే మరో మూడేళ్లు పొడిగించుకోవచ్చు. ఏటా ఏప్రిల్, జూలై, అక్టోబర్, జనవరి నెలల మొదటి పనిదినంలో వడ్డీని చెల్లిస్తారు. ఆ సమయంలో క్లెయిమ్ చేసుకోకపోతే వడ్డీ పెరగదు. కొన్ని సమయాల్లో నిబంధనలకు లోబడి ఏడాది తర్వాత ఖాతాను మూసివేయవచ్చు. ఈ పథకం వల్ల వడ్డీతో పాటు కొన్ని ఇతర ప్రయోజనాలు లభిస్తాయి. సీనియర్ సిటిజన్ (తల్లి) కు పన్ను మినహాయింపులు అందజేస్తారు. దీనిలో పెట్టుబడికి సెక్షన్ 80 సీ కింద ఏడాదికి రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు ఇస్తారు. అయితే వడ్డీ రూపంలో వచ్చే ఆదాయానికి పన్ను కట్టాలి. దీనిలోనూ రూ.50 వేల వరకూ పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. కాగా.. ఈ పథకంలో పెట్టుబడి కోసం కుమారుడు లేదా కుమార్తె తమ సీనియర్ సిటిజన్ తల్లికి ఇచ్చే బహుమతి ఏదైనా ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 56 ప్రకారం పన్ను రహితంగా ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు, పోస్టాఫీసుల్లో చాలా సులభంగా ఎస్సీఎస్ఎస్ ఖాతాలను తెరవొచ్చు. ముందుగా సమీపంలోని బ్రాంచ్ కు వెళ్లి, దరఖాస్తు ఫారంలో వివరాలు నింపాలి. మీ పాన్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫొటో, చిరునామా రుజువులు అందజేయాలి. ఖాతాలో రూ.లక్ష కంటే తక్కువ డిపాజిట్ చేస్తే నగదు అందజేయవచ్చు. ఆ పరిమితి దాటితే చెక్కు ద్వారా సొమ్ము అందజేయాలి. ఖాతా తెరిచిన తర్వాత మీకు పాస్ పుస్తకం అందజేస్తారు.

# భారతదేశ ఆయుధాలపై ప్రపంచ దేశాల ఆసక్తి.. గణనీయంగా పెరిగిన ఎగుమతులు



భారతదేశంలో తయారీ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, ఇండియా పరస్పర సైనిక చర్యతో ఇండియా పవర్ ఏంటో? ప్రపంచ దేశాలకు తెలిసింది. దీంతో చాలా దేశాలు భారతదేశంలో తయారయ్యే రక్షణ రంగ ఉత్పత్తుల కొనుగోలుకు ముందుకు వస్తున్నాయి. ఆపరేషన్ సింధూర్ ఎఫెక్ట్ వల్లే కాకుండా ముందు నుంచే అంటే ఓ పదేళ్ల నుంచే రక్షణ రంగ ఉత్పత్తులు భారీగా పెరుగుతున్నాయి. భారతదేశంలో గత 11 సంవత్సరాల్లో దాదాపు 100 దేశాలకు భారతదేశం చేసిన రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగాయి, 2014 ఆర్థిక సంవత్సరంలో రూ.686 కోట్ల నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.23,622 కోట్లకు చేరుకున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక లైసెన్సింగ్ విధానాన్ని సరళీకృతం చేయడం, లైసెన్స్ పాలన నుంచి భాగాలను తొలగించడం, పరికరాల ఎగుమతులకు నియమాలను సడలించడం వంటి అనేక విధాన చర్యలు భారతదేశం రక్షణ పరికరాల నికర దిగుమతిదారు నుంచి ఎగుమతిదారుగా మారడానికి దోహదపడ్డాయని నిపుణులు పేర్కొంటున్నారు. దేశ రక్షణ పరికరాలు తాజా సాంకేతిక పరిజ్ఞానంతో బాగా అనుసంధానించి ఉండడం వల్ల భారతదేశ రక్షణ ఎగుమతులు ప్రస్తుతం ఉన్న దానికంటే చాలా ఎక్కువ వేగంతో పెరుగుతాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.23,622 కోట్లకు పెరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.21,083 కోట్ల నుంచి 12 శాతం పెరిగి ఈ స్థాయికు చేరాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ రక్షణ రంగ ఎగుమతులు రూ.30,000 కోట్లు దాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2029 నాటికి రక్షణ ఎగుమతులను రూ.50,000 కోట్లకు పెంచాలని రక్షణ మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. గతంలో భారతదేశం రక్షణ రంగ ఉత్పత్తుల కోసం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడేది.

# డాక్టర్స్ సెల్ జిల్లా కోఆర్డినేటర్ గా రాజ్‌కుమార్(శ్యామ్)నియామకం



**బెల్లంపల్లి డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలోని డాక్టర్స్ సెల్ మెడికల్ %డ% హెల్త్ విభాగంలో మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్‌గా కోతపల్లి రాజ్‌కుమార్ (శ్యామ్ )ని శనివారం నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు టీపీసీసీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర చైర్మన్ డా.ఎం.రాజీవ్ ఎంబీబీఎస్ , ఎండీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కృషి చేయాలని,ప్రజారోగ్య రంగం బలోపేతానికి తన వంతు సహకారం అందించాలని డా.రాజీవ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి రాజ్‌కుమార్ (శ్యామ్ మాట్లాడుతూ... తనపై ఈ బాధ్యతను అప్పగించిన టీపీసీసీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర చైర్మన్ డా. ఎం.రాజీవ్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో పార్టీని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. అలాగే ప్రజారోగ్య పరిరక్షణ,వైద్య సేవల విస్తరణలో డాక్టర్స్ సెల్ కీలక పాత్ర పోషించేలా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు...

# ఘనంగా బొట్ల సంపత్ జన్మదిన వేడుకలు






**డిసెంబర్ 20 (అఖండ భూమి న్యూస్):** ఆలేరు మున్సిపల్ పట్టణానికి చెందిన సంఘమిత్ర సేవా సంస్థ చైర్మన్ బొట్ల సంపత్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, బండ అశ్వినికి పై చదువుల కోసం రూ.25,000/- ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బొట్ల సంపత్ మాట్లాడుతూ, సంఘమిత్ర సేవా సంస్థ విద్య, ఉపాధి, వైద్యం రంగాలలో సేవలందించడమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. అనంతరం సంఘమిత్ర జిల్లా కోఆర్డినేటర్ కంతుల శంకర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తునికి దశరథ, ఎగ్గిడి సంపత్, బందెల సుభాష్,వడ్డెమన్ నరేందర్, భాను ప్రకాష్,పల్లె మహేష్, సంగి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.